FOR ADS.......
ఆకాంక్ష
CONTACT :
8333818121

TGTEL/25/A1964
# తొలి ఆకాంక్ష
తెలుగు సంచలన దిన పత్రిక

## విలేకరులు కావలెను
ప్రజా సమస్యల పరిష్కార మార్గాలనే లక్ష్యంగా ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న తొలి ఆకాంక్ష దినపత్రికలో భువనగిరి, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి, జగిత్యాల, జనగాం, మహబూబ్ నగర్, నల్గొండ, ఖమ్మం, ఆదిలాబాద్, కామారెడ్డి, యాదాద్రి మేడ్చల్ మల్కాజిగిరి, వరంగల్, జోగులాంబ గద్వాల్ , సూర్యాపేట, జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్‌తో పాటు ...
అన్ని జిల్లాలోని నియోజక వర్గ కేంద్రాలకు విలేకరులు కావలెను ..
సంప్రదించండి...
8333818121
ఎడిటర్ పెనగొండ సతీష్
తొలి ఆకాంక్ష akankshanews.com

ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక :119 ఎడిటర్ : పెనగొండ సతీష్ పేజీలు : 08, వెల. 5రూ/ శుక్రవారం- 19 -డిసెంబర్ - 2025

## చంద్రబాబును దార్శనిక నేతగా అభివర్ణించిన ఏపీ డిప్యూటీ సీఎం



- చంద్రబాబుకు ప్రతిష్టాత్మక 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్' పురస్కారం
- ది ఎకనామిక్ టైమ్స్ అవార్డుపై అభినందనలు తెలిపిన పవన్ కల్యాణ్
- సీఎం చంద్రబాబుకు ప్రతిష్మాత్మక అవార్డు...
- అభినందించిన పవన్ కల్యాణ్
- ఆయన కృషితోనే స్వర్ణాంధ్ర 2047 సాధ్యమన్న పవన్

ప్రముఖ ఆంగ్ల దినపత్రిక 'ది ఎకనామిక్ టైమ్స్' అందించే ప్రతిష్మాత్మక 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్' పురస్కారం ఏపీ సీఎం చంద్రబాబుకు మిగతా..2లో

## పల్లెపోరులో కాంగ్రెస్ జోరు - మూడు విడతలోనూ 2,246 స్థానాల్లో విజయం



- మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు
- అత్యధిక స్థానాల్లో ముందంజలో ఉన్న కాంగ్రెస్

హైదరాబాద్: : తెలంగాణ రాష్ట్రంలో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జయకేతనం ఎగురవేసింది. మొదటి, రెండో విడతల్లో ద్దాదాపు 56 % స్థానాలను గెలిచిన పార్టీ మూడో విడతలోనూ అదే ఆధిక్యాన్ని కొనసాగించింది. 2,246 స్థానాల్లో విజయం : బుధవారం మొత్తం 4,159 స్థానాలకు జరిగిన ఎన్నికల్లో ఏకగ్రీవాలతో కలిపి కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులు 2,246 స్థానాలను గెలిచారు. బీఆర్?ఎస్? 1,163, బీజేపీ 246, ఇతరులు 491 స్థానాల్లో విజయం సాధించారు. వీరిలో సీపీఐ మద్దతుదారులు 24 చోట్ల, సీపీఎం వారు 7 చోట్ల గెలిచారు. సిద్దిపేట మినహా మిగిలిన 30 జిల్లాల్లోనూ కాంగ్రెస్ పార్టీ ఆధిక్యం సాధించింది. మిగతా..2లో

## కేసీఆర్‌కు సీఎం రేవంత్ సవాల్..



- బీఆర్ఎస్ అధినేత, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కి సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు.
- నదీ జలాల విషయంలో మాట్లాడేందుకు కేసీఆర్ మీడియా ముందుకు రానున్నారని వార్తలు వస్తున్న నేపథ్యంలో..
- సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. నదీ జలాలు, ప్రాజెక్టులపై..

### పంచాయతీ ఎన్నికల ఫలితాలు మా రెండేళ్ల

# పాలనపై తీర్పుగా భావిస్తున్నాం

- గ్రామ పంచాయతీ ఎన్నికల ఫలితాలపై సీఎం మీడియా సమావేశం
- బీఆర్ఎస్, బీజేపీ ఒకటేనన్న సీఎం
- 2029 అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇవే ఫలితాలన్న ముఖ్యమంత్రి రేవంత్



హైదరాబాద్: : ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లు అయిన తర్వాత జరిగిన ఎన్నికల్లో మళ్లీ కాంగ్రెస్?ను ఆదరించారని సీఎం రేవంత్?రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్? పార్టీ అద్భుతమైన ఫలితాలు సాధించిందన్నారు. హైదరాబాద్?లో జరిగిన మీడియా సమావేశంలో సీఎం రేవంత్?రెడ్డి గ్రామ పంచాయతీ ఎన్నికల ఫలితాలపై మాట్లాడారు. విలేకరులు అడిగిన ప్రశ్నలకు ముఖ్యమంత్రి సమాధానమిచ్చారు.

**పంచాయతీ ఎన్నికల ఫలితాలు మా రెండేళ్ల పాలనపై తీర్పుగా భావిస్తున్నాం : సీఎం రేవంత్?**

ఈ సందర్భంగా సీఎం రేవంత్?రెడ్డి మాట్లాడుతూ, మిగతా..2లో

### నాంపల్లి కోర్టుకు హాజరైన

# మంత్రి సీతక్క

- గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నమోదైన కేసు
- కరోనాను ఆరోగ్యశ్రీలో చేర్చాలని 2021లో ధర్నా
- సీతక్కతో పాటు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ కూడా హాజరు



హైదరాబాద్: తెలంగాణ మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఈరోజు నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టుకు హాజరయ్యారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నమోదైన కేసు విచారణలో భాగంగా ఆమెతో పాటు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ కూడా కోర్టు ఎదుట హాజరయ్యారు. 2021లో కరోనా మహమ్మారి తీవ్రంగా ఉన్న సమయంలో, కోవిడ్ చికిత్సను ఆరోగ్యశ్రీ పథకంలో చేర్చాలని డిమాండ్ చేస్తూ సీతక్క, అప్పటి ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద నిరాహార దీక్ష చేపట్టారు.

## ప్రధాని మోదీకి ఒమన్ అత్యున్నత పురస్కారం... 29వ అంతర్జాతీయ గౌరవం



- 'ది ఫస్ట్ క్లాస్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ఒమన్'ను ప్రదానం చేసిన సుల్తాన్
- రెండు రోజుల క్రితం ఇథియోపియా నుంచి కూడా అత్యున్నత గౌరవం
- భారత్-ఒమన్ మధ్య కీలక సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం
- ఇరు దేశాల 70 ఏళ్ల దౌత్య సంబంధాలకు గుర్తుగా ఈ పర్యటన

## 2026 అసెంబ్లీ ఎన్నికల్లో మా పోటీ దుష్టశక్తి 'డీఎంకే'తోనే



వివరాలు 2లో..

- డీఎంకేపై విమర్శలు గుప్పించిన టీవీకే చీఫ్ దళపతి విజయ్
- దివంగత సీఎంలు అన్నాదురై, ఎంజీఆర్ అందరికీ స్ఫూర్తి అని వెల్లడి

ఢిల్లి : తమిళనాట రాజకీయ అరంగేట్రం చేసిన తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత, అగ్ర నటుడు దళపతి విజయ్ సంచలన కామెంట్స్ చేశారు. 2026 అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అధికార పార్టీ డీఎంకేపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. డీఎంకేను దృష్టశక్తిగా అభివర్ణించారు. తన పార్టీ టీవీకేను పవిత్ర శక్తిగా చెప్పుకొచ్చారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో నిజమైన పోటీ పవిత్ర శక్తి - దుష్టశక్తి మధ్యనే ఉంటుందని

### 27న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం రద్దు,

# అసెంబ్లీ ఎన్నికలపై చర్చ

- దేశంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై సమావేశంలో విస్తృత చర్చ



మిగతాది 2లో

ఢిల్లి : కాంగ్రెస్ పార్టీ అత్యున్నత నిర్ణయాత్మక వింగ్ అయిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం ఈ నెల 27వ తేదీన జరగనుంది. కేంద్ర ప్రభుత్వం ఎంజీఎన్‌రేగా పథకాన్ని రద్దు చేసి కొత్త చట్టాన్ని తీసుకురావడంపై, అలాగే దేశంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై సమావేశంలో విస్తృతంగా చర్చించనున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.

**ఆ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల కోసం!**

బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎదురైన పరాజయం తర్వాత జరుగుతున్న మొదటి సమావేశం కావడం వల్ల దీనికి ప్రత్యేక ప్రాధాన్యం ఏర్పడింది. అంతేకాదు, 2026 తొలి అర్ధభాగంలో జరగనున్న అసోం, తమిళనాడు, పుదుచ్చేరి, కేరళ, బంగాల్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల కోసం పార్టీ వ్యూహాన్ని సీడబ్ల్యూసీ సమావేశంలో ఖరారు చేసే అవకాశం ఉందని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు.

**ఎంజీఎన్‌రేగా రద్దుపై పోరాటం**

యూపీఏ ప్రభుత్వ హయాంలో అమల్లోకి వచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ను రద్దు చేసి, దాని స్థానంలో వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ్) బిల్లు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఈ బిల్లును లోక్‌సభ గురువారం ఆమోదించింది. ఈ సమయంలో విపక్ష ఎంపీలు వెల్‌లోకి వచ్చి నిరసన చేపట్టాయి.

## గవర్నర్ ను కలవడానికి జగన్ తో పాటు 40 మందికి మాత్రమే అనుమతి



- ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిరసన
- గవర్నర్‌కు కోటి సంతకాల పత్రాలను సమర్పించనున్న జగన్
- అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన తర్వాత కాలినడకన లోక్ భవన్ కు

### ప్రేమగా మొదలై రక్తపాతంగా

# ముగిసిన బంధం....

- ప్రేమించి పెళ్లి చేసుకున్న భార్యను కిరాతకంగా కొట్టి చంపిన భర్త..
- పెళ్ళైనా ఎనిమిది నెలల పెళ్లి జీవితం ముగింపు...
- భార్య హత్య కేసులో పరారీలో ఉన్న భర్త...




వికారాబాద్.డిసెంబర్18(ఆకాంక్ష) : వారిద్దరూ ఒకరినొకరు ఇష్టపడ్డారు.. పెళ్లి చేసుకొని జీవితాంతం ఒకరికొకరు తోడు నీడగా కలిసి నడవాలని ఎన్నో ఆశలను పెట్టుకొని తమ ప్రేమను పెద్దల సహకారంతో పెండ్లిగా మార్చుకున్నారు. ఇరు కుటుంబాల ఒప్పందంతో ఎంతో సంతోషంగా చేసుకున్న పెళ్లి చివరకు రక్తపాతంగా ముగిసింది. వికారాబాద్ జిల్లా తాండూరు మండలంలో చోటు చేసుకున్న ఓ దారుణ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ప్రేమించి పెళ్లి చేసుకున్న భార్యను క్షణికావేశంలో భర్త కిరాతకంగా కొట్టి చంపిన సంఘటన వెలుగులోకి వచ్చింది. లవ్ మ్యారేజ్ చేసుకున్న ఎనిమిది నెలలకే ఈ హ ృదయవిదారక ఘటన జరగడం స్థానికులను షాక్‌కు గురిచేసింది. తాండూరు మండలానికి చెందిన పరమేశ్, అనూష (22) గత ఎనిమిది నెలల క్రితం పరస్పరం ప్రేమించి కుటుంబ పెద్దల అంగీకారంతో వివాహం చేసుకున్నారు. పెళ్లి తర్వాత మొదట కొంతకాలం అన్యోన్యంగా జీవించిన ఈ దంపతుల మధ్య ఇటీవల కాలంలో విభేదాలు మొదలైనట్లు తెలుస్తోంది. చిన్న చిన్న విషయాలకే గొడవలు జరుగుతూ, మాటల తూటాలు కాస్తా ఘర్షణల వరకు వెళ్లినట్లు కుటుంబ సభ్యులు చెబుతున్నారు.ఈ క్రమంలో ఇద్దరి మధ్య మరోసారి తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. మాటల తగాదా క్రమంగా ఘర్షణకు దారి తీసింది. కోపోద్రిక్తుడైన పరమేశ్ తనపై అదుపు కోల్పోయి అనూషపై విచక్షణారహితంగా దాడి చేశాడు. తీవ్రంగా కొట్టడంతో ఆమెకు తీవ్ర గాయలై స్థితిలో ఈ దాడిలో అనూష అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది.భార్య మ ృతి చెందిందని గ్రహించిన పరమేశ్ భయాందోళనకు గురై సంఘటనా స్థలం నుంచి పరారైనట్లు పోలీసులు తెలిపారు. ఇంట్లో రక్తపు మడుగులో పడి ఉన్న అనూషను చూసిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. మిగతా..2లో

### బడి పిల్లలకు గుడ్‌న్యూస్

## 'స్మార్ట్ కిచెన్'ల ద్వారా వేడివేడి భోజనం

- 'స్మార్ట్ కిచెన్, స్మార్ట్ హెల్త్, స్మార్ట్ చిల్డ్రన్' ఇదే మన విధానం
- టీటీడీ తరహాలో క్వాలిటీ చెకింగ్
- కలెక్టర్ల సదస్సులో సీఎం కీలక ఆదేశాలు
- రాష్ట్రవ్యాప్తంగా 'స్మార్ట్ కిచెన్'ల ద్వారా వేడివేడి భోజనం



అమరావతి : పిల్లల ఆరోగ్యంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన ఆహారం అందించడమే లక్ష్యంగా ప్రణాళిక రచించింది. ఇకపై రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో 'స్మార్ట్ కిచెన్'ల ద్వారా వేడివేడి భోజనం అందనుంది. కడప జిల్లాలో ప్రయోగాత్మకంగా అమలు చేసి విజయవంతమైన ఈ విధానాన్ని, ఇప్పుడు రాష్ట్రమంతటా విస్తరించనున్నారు. ఉండవల్లిలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన రెండో రోజు కొనసాగుతున్న కలెక్టర్ల సదస్సులో ఈ మేరకు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

## ప్రేమగా మొదలై రక్తపాతంగా ముగిసిన బంధం...

సమాచారం అందుకున్న పోలీసులు తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలనలు చేపట్టారు.మ ృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తాండూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు పరారీలో ఉన్న నిందితుడి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. త్వరలోనే నిందితుడిని పట్టుకుని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. ఎనిమిది నెలల క్రితం పెళ్లి చేసుకొని ఇంటికి వచ్చి ఆనందంగా జీవితం ప్రారంభించిన అనూష ఇంత దారుణంగా మ ృతి చెందడం కుటుంబ సభ్యులను తీవ్ర విషాదంలో ముంచింది. ప్రేమ పెళ్లి అంటూ ఆశీర్వదించిన బంధువులు, గ్రామస్తులు ఈ ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు.ఈ ఘటనతో తాండూరు పరిసర ప్రాంతాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. పోలీసులు దర్యాప్తు వేగవంతం చేయడంతో పాటు, ఇలాంటి ఘటనలు పునరావ ృతం కాకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు

## బడి పిల్లలకు గుడ్?న్యూస్
## 'స్మార్ట్ కిచెన్'ల ద్వారా వేడివేడి భోజనం

విద్య, ఆరోగ్యంపై జరిగిన చర్చలో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. రాష్ట్రమంతా స్మార్ట్ కిచెన్లే: విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రభుత్వ ప్రణాళికను వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఇకపై స్మార్ట్ కిచెన్ల ద్వారానే ఆహారం అందించేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ఈ భారీ ప్రాజెక్టు కోసం జిల్లాల వారీగా కిచెన్ల నిర్మాణం చేపట్టాల్సి ఉందన్నారు. ఇందుకోసం అవసరమైన భూములను వెంటనే పరిశీలించాలని కలెక్టర్లను ఆదేశించారు. కడపలో అమలు చేస్తున్న స్మార్ట్ కిచెన్ విధానాన్ని ఇటీవలే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు చూపించామని లోకేశ్ గుర్తు చేశారు. ఈ విధానం చూసి కేంద్ర మంత్రి ఫిదా అయ్యారని, ఇది చాలా బాగుందని ప్రశంసించారని తెలిపారు. స్మార్ట్ హెల్త్ – స్మార్ట్ చిల్డ్రన్: ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు కొత్త నినాదాన్ని ఇచ్చారు. 'స్మార్ట్ కిచెన్, స్మార్ట్ హెల్త్, స్మార్ట్ చిల్డ్రన్' అన్నట్టుగా మన విధానం ఉండాలని సూచించారు. ఆహారం బాగుంటేనే ఆరోగ్యం బాగుంటుందని, అప్పుడే పిల్లలు చురుగ్గా ఉంటారని సీఎం అభిప్రాయపడ్డారు. కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, తమ జిల్లాలో చేపట్టిన 'స్మార్ట్ కిచెన్ ఫర్ ఆల్ ద స్కూల్స్' ప్రాజెక్టు గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఇది చూసిన సీఎం, రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు కడప వెళ్లి అక్కడి స్మార్ట్ కిచెన్లను సందర్శించాలని, ఆ మోడల్‌ను అధ్యయనం చేయాలని ఆదేశించారు. స్మార్ట్ కిచెన్ల ద్వారా తయారయ్యే ఆహారాన్ని అంగన్‌వాడీ కేంద్రాలకు కూడా పంపాలన్నారు. అలాగే సంక్షేమ హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలల్లోని విద్యార్థులకు కూడా ఇక్కడి నుంచే ఆహారం అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కడప జిల్లాలోని అన్ని స్కూళ్లలో చిన్నారులకు, విద్యార్థులకు సమగ్ర వైద్య పరీక్షలు నిర్వహించాలని సీఎం అక్కడి కలెక్టర్‌ను ఆదేశించారు. రైతు బజార్లలో 'న్యాచురల్' ఉత్పత్తులు: ఆరోగ్యమే మహాభాగ్యం అనే సూత్రం రైతు బజార్లకు కూడా వర్తింపజేయాలని చంద్రబాబు అన్నారు. రైతు బజార్లలో ప్రకృతి వ్యవసాయ (న్యాచురల్ ఫార్మింగ్) ఉత్పత్తులు విరివిగా లభించేలా చూడాలన్నారు. వీటికి కూడా సర్టిఫికేషన్ ఉండాలని, నాణ్యమైన ఉత్పత్తులను వినియోగదారుల ఇళ్లకే డోర్ డెలివరీ చేసే వ్యవస్థను తీసుకురావాలని అధికారులకు సూచించారు.

## గవర్నర్ ను కలవడానికి జగన్ తో పాటు
## 40 మందికి మాత్రమే అనుమతి

అమరావతి : ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ చేస్తున్నారంటూ వైసీపీ అధినేత జగన్ చేపట్టిన ఉద్యమం కీలక దశకు చేరుకుంది. ఈ అంశంపై రాష్ట్రవ్యాప్తంగా సేకరించిన కోటి సంతకాల పత్రాలను గవర్నర్‌కు అందజేసేందుకు ఆయన కాసేపట్లో లోక్ భవన్‌కు వెళ్లనున్నారు. అయితే, జగన్‌తో పాటు 40 మంది వైసీపీ నేతలకు మాత్రమే గవర్నర్‌ను కలిసేందుకు అనుమతి లభించింది. ఇప్పటికే తన తాడేపల్లి నివాసం నుంచి జగన్ పలువురు ముఖ్య నేతలతో కలిసి విజయవాడకు బయల్దేరారు. బందర్ రోడ్డులోని అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం, ఆయన పార్టీ శ్రేణులతో కలిసి కాలినడకన లోక్‌భవన్‌కు వెళతారు. పోలీసుల నిబంధనల మేరకు 40 మంది నేతల బృందం ఆయన వెంట వెళ్లనుంది. గవర్నర్‌తో భేటీ ముగిసిన తర్వాత జగన్ మీడియాతో మాట్లాడనున్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో 17 ప్రభుత్వ వైద్య కళాశాలల ఏర్పాటుకు శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. అయితే, ప్రస్తుత ప్రభుత్వం వాటి నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేసి, ప్రైవేటీకరించేందుకు ప్రయత్నిస్తోందని వైసీపీ ఆరోపిస్తోంది. దీనికి వ్యతిరేకంగా అక్టోబర్‌లో 'రచ్చబండ' కార్యక్రమం ద్వారా కోటి సంతకాల సేకరణను ప్రారంభించారు. ప్రజల నుంచి సేకరించిన ఈ సంతకాలను గవర్నర్ దృష్టికి తీసుకెళ్లడం ద్వారా, ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఒత్తిడి తీసుకురావడమే లక్ష్యంగా వైసీపీ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది.

## చంద్రబాబును దార్శనిక నేతగా
## అభివర్ణించిన ఏపీ డిప్యూటీ సీఎం

లభించడం పట్ల డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబుకు ఆయన హృదయపూర్వక అభినందనలు తెలిపారు. చంద్రబాబును ఒక దార్శనిక నేతగా పవన్ కల్యాణ్ అభివర్ణించారు. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడం, ఐటీ, గ్రీన్ ఎనర్జీ రంగాలను ప్రోత్సహించడం, పాలనలో సంస్కరణలు తీసుకురావడంలో ఆయన చూపిన చొరవ, కృషి ఎంతో స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఆయన చేపట్టిన కార్యక్రమాలు 'స్వర్ణాంధ్ర 2047' లక్ష్య సాధనకు మార్గం సుగమం చేస్తున్నాయని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. రాష్ట్రం, దేశం అభివృద్ధి పథంలో పయనించేందుకు చంద్రబాబు చేస్తున్న కృషికి మరింత శక్తి చేకూరాలని ఆకాంక్షిస్తున్నట్లు పవన్ కల్యాణ్ తన సందేశంలో తెలిపారు. ఆయన మరిన్ని విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు చెప్పారు.

## నాంపల్లి కోర్టుకు హాజరైన మంత్రి సీతక్క

కరోనా రోగులకు ఉచిత అంబులెన్స్ సేవలు అందించాలని, వ్యాధితో మరణించిన వారి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సాయం చేయాలని వారు అప్పటి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అయితే, లాక్‌డౌన్ నిబంధనలు అమల్లో ఉండగా ఇందిరాపార్క్ వద్ద ధర్నా నిర్వహించి, కరోనా వ్యాప్తికి కారణమవుతున్నారని ఆరోపిస్తూ అప్పటి కేసీఆర్ సర్కార్ సీతక్క, బల్మూరి వెంకట్‌పై కేసు నమోదు చేసింది. ఆ కేసుకు సంబంధించిన విచారణలో భాగంగానే ఇవాళ వారిద్దరూ న్యాయస్థానం ముందు హాజరయ్యారు.

## కేసీఆర్‌కు సీఎం రేవంత్ సవాల్..

హైదరాబాద్, డిసెంబర్ 18: బీఆర్ఎస్ అధినేత, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కి సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. నదీ జలాల విషయంలో మాట్లాడేందుకు కేసీఆర్ మీడియా ముందుకు రానున్నారని వార్తలు వస్తున్న నేపథ్యంలో.. సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. నదీ జలాలు, ప్రాజెక్టులపై చర్చిద్దాం రండి అంటూ కేసీఆర్‌కు ముఖ్యమంత్రి ఛాలెంజ్ విసిరారు. కేసీఆర్ ఎప్పుడు కోరితే అప్పుడు అసెంబ్లీ సమావేశాలు పెడతానని అన్నారు. బురదజల్లి పారిపోవడం కాదు.. నీటి వాటాల్లో ఎవరి హయాంలో అన్యాయం జరిగిందో చర్చిద్దాం రావాలంటూ కేసీఆర్‌కు సవాల్ విసిరారు సీఎం రేవంత్. 'కృష్ణా జలాలపై ప్రతిపక్ష నేతగా లేఖ రాయండి. కృష్ణా జలాల్లో ఎవరు అన్యాయం చేశారో చర్చకు సిద్ధం. గోదావరి, కృష్ణా జలాలపై సభలో చర్చకు సిద్ధంగా ఉన్నాం. ఉమ్మడి రాష్ట్రంలో కంటే బీఆర్ఎస్ హయాంలోనే ఎక్కువ ద్రోహం చేశారు. మీరు చేసిన ద్రోహాన్ని ఆధారాలతో సహా నిరూపిస్తాం.' అని రేవంత్ అన్నారు. తెలంగాణలో పంచాయతీ ఎన్నిక పోరు ముగిసింది. ఈ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ హవా చాటింది. పెద్ద సంఖ్యలో సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా గురువారం నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీడియా ముందుకు వచ్చారు. కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లకు శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు.. రాష్ట్రంలో చోటు చేసుకుంటున్న రాజకీయ పరిణామాలపైనా కీలక కామెంట్స్ చేశారు.

## కేటీఆర్ వచ్చాక బీఆర్ఎస్ గెలవలేదు..

కేటీఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత జరిగిన ఏ ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ పార్టీ గెలవలేదని సీఎం రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. కేటీఆర్‌ను తప్పించాలని హరీష్ రావు వర్గం సోషల్ మీడియాలో ప్రచారం మొదలు పెట్టిందని.. అందుకే ఆ విషయం చర్చకు రాకుండా కేటీఆర్ జిల్లాల పర్యటనలు మొదలు పెట్టారని అన్నారు. ఇదిలాఉంటే.. ఫుట్‌బాల్ ఆడించాలనే తన మనవడిని తీసుకెళ్లినట్లు సీఎం వివరించారు. తాము పబ్బులు, గబ్బుల చుట్టూ తిప్పలేదన్నారు.

27న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం రద్దు, అసెంబ్లీ ఎన్నికలపై చర్చ

కొందరు ప్రతిపక్ష నేతలు వీబీ జీ రామ్ జీ బిల్లు ప్రతులను చించి విసిరేశారు. ఆ గందరగోళం నేపథ్యంలో లోక్‌సభ శుక్రవారానికి వాయిదా పడింది. అయితే కేంద్రప్రభుత్వం నిర్ణయాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఇది కేవలం పథకానికి పేరు మార్చడం కాదని, ప్రపంచంలోనే అతిపెద్ద ఉపాధి హామీ పథకాన్ని వ్యవస్థాపితంగా అంతమొందించడమేనని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కానీ బిల్లుపై చర్చ సందర్భంగా విపక్షాల ఆరోపణలకు కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ బదులిచ్చారు. మహాత్మాగాంధీ సిద్ధాంతాలకు అనుగుణంగానే మోదీ ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోందన్నారు.

### పేదల హక్కును లాక్కుంటున్నారు

కొత్త చట్టం ద్వారా ప్రభుత్వం పేదల నుంచి పని చేసే హక్కును లాక్కుంటోందని ఖర్గే ఆరోపించారు. ఇది ఎంజీఎన్‌రేగా పథకానికి మరణశాసనమని, దీనికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఉద్యమం చేపడతామని తెలిపారు. ఎంజీఎన్‌రేగా ద్వారా కోట్లాది గ్రామీణ కుటుంబాలకు ఉపాధి లభించిందని, ముఖ్యంగా కష్టకాలాల్లో ఇది పేదలకు పెద్ద అండగా నిలిచిందని కాంగ్రెస్ నేతలు గుర్తుచేస్తున్నారు. మహాత్మా గాంధీ పేరుతో ఉన్న పథకాన్ని తొలగించడం ద్వారా గాంధీజీ ఆలోచనలను అవమానించడమేనని పార్టీ ఆరోపిస్తోంది.

## ఆ విధానాలు దేశానికే ఆదర్శం - మంచి ఫీడ్ బ్యాక్‌తో మరింత ఉత్సాహం



జిల్లాల్లో అత్యుత్తమ విధానాల ద్వారా సేవలందిస్తున్న కలెక్టర్లను సీఎం అభినందించారు. వచ్చే కలెక్టర్ల సమావేశం నాటికి ప్రజలకు ఉపయోగపడే మరిన్ని వినూత్న ఆలోచనలు, కార్యక్రమాలతో రావాలని పిలుపునిచ్చారు. సాంకేతికత ద్వారా వినూత్న ఆలోచనలతో ప్రజలకు ప్రయోజనం కలిగించాలని దిశానిర్దేశం చేశారు. విద్యాశాఖలో ఈ మార్పు జరగాలని ఆకాంక్షించారు. కలెక్టర్లు మరింత మెరుగైన మోడళ్లతో కొత్త విధానాలు అమలు చేయాలని దిశానిర్దేశం చేశారు. ముస్తాబు కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. టీటీడీ తరహాలో తనిఖీ వ్యవస్థ: రాష్ట్ర వ్యాప్తంగా అన్ని స్కూళ్లకు స్మార్ట్ కిచెన్ల ద్వారా ఆహారం అందించేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. స్మార్ట్ కిచెన్ల నిర్మాణం కోసం భూములను పరిశీలించాలన్నారు. కడపలోని స్మార్ట్ కిచెన్ విధానాన్ని కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్?కు చూపించామని ఆయనకు ఈ విధానం నచ్చిందని అన్నారు. కడప జిల్లాలో చేపట్టిన స్మార్ట్ కిచెన్ ఫర్ ఆల్ ద స్కూల్స్ ప్రాజెక్టును జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ వివరించారు. స్మార్ట్ కిచెన్ స్మార్ట్ హెల్త్ స్మార్ట్ చిల్డ్రన్ అన్నట్టుగా ఈ విధానాన్ని తీర్చిదిద్దాలని సీఎం చంద్రబాబు సూచించారు. అన్ని జిల్లాల కలెక్టర్లు కడప స్మార్ట్ కిచెన్లను సందర్శించాలని కోరారు. స్మార్ట్ కిచెన్?కు సర్టిఫికేషన్ కూడా తీసుకోవటం అభినందనీయమని టీటీడీ తరహాలోనే తనిఖీ వ్యవస్థ ఉండాలని తెలిపారు. రైతు బజార్లలోనూ నాచురల్ ఫార్మింగ్ ఉత్పత్తులు రావాలని, సర్టిఫికేషన్?తో పాటు డోర్ డెలివరీ వచ్చేలా ఉండాలన్నారు. స్మార్ట్ కిచెన్ల ద్వారా అంగన్ వాడీలు, సంక్షేమ హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలలకూ ఆహారం అందించాలని సూచించారు. కడపలోని అన్ని స్కూళ్లల్లో చిన్నారులకు, విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పూర్తిస్థాయిలో ఈ బెస్ట్ ప్రాక్టీసెస్?ను మరింతగా విస్తృతపరిస్తే ప్రజలకు ఉపయోగం కలుగుతుందని సీఎం అన్నారు. రిజిస్ట్రేషన్ శాఖలోనూ వినూత్న మార్పు వచ్చిందని 22ఏ భూముల విషయంలో ఏలూరు, బాపట్ల తదితర ప్రాంతాల్లో చేసిన మోడల్?ను ఇతర ప్రాంతాల్లోనూ చేయాలని ఆదేశించారు. రెవెన్యూ రికార్డుల డిజిటైజేషన్?లో ఏఐ వినియోగం ప్రాజెక్టుపై అనంతపురం కలెక్టర్ ఆనంద్ ప్రజెంటేషన్ ఇచ్చారు. రెవెన్యూ ఆఫీస్ టూల్ తయారు చేసి యూజర్లకు అనువుగా మార్చామని వివరించారు. నాటుసారా తయారీ గ్రామాల్లో మార్పు: అనంత జిల్లాలో గ్రామస్థాయిలో రెవెన్యూ రికార్డుల లైబ్రరీ సిద్ధంగా ఉందని వెల్లడించారు. వివిధ అంశాలపై తనకు వచ్చిన ఫీడ్ బ్యాక్?ను సీఎం కలెక్టర్ల కాన్ఫరెన్సులో పంచుకున్నారు. రిజిస్ట్రేషన్ల విధానం, నీటి భద్రత వంటి విషయాలు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నందుకు ఆనందంగా ఉందని తెలిపారు. 10 నిమిషాల్లో రిజిస్ట్రేషన్ పూర్తి చేసి తమను పంపించేశారని అదనంగా రూపాయి కూడా తీసుకోలేదని తనకు ఫోన్ వచ్చిందని సీఎం చెప్పారు. తిరుపతికి వెళ్తున్న మార్గంలో చెరువులన్నీ నీటి నిండిపోయాయని, తమకు చాలా సంతోషంగా ఉందని, ఎనర్జీ లెవల్స్ కూడా పెరిగాయన్నారు. ప్రాజెక్టు మార్పు అనే వినూత్న ఆలోచన ద్వారా 140 నాటుసారా తయారీ గ్రామాల్లో స్పష్టమైన మార్పు తీసుకురావడం పట్ల ఏలూరు జిల్లా కలెక్టర్‌ను సీఎం చంద్రబాబు అభినందించారు. కేవలం అరెస్టులు, కేసులతో వారి జీవితాల్లో మార్పు తీసుకురాలేమని ఇలాంటి కార్యక్రమాల ద్వారానే వారిలో మార్పు తీసుకురావచ్చని నిరూపించారన్నారు. ప్రాజెక్టు మార్పు కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని సూచించారు. డ్రగ్స్ నియంత్రణపై కూడా దృష్టి పెట్టాలని దిశా నిర్దేశం చేశారు. డ్రగ్స్ తీసుకునే వ్యక్తులను కూడా మార్చేలా ఉపాధి కల్పించాలని సీఎం ఆదేశించారు. శాఖలన్నీ ఇంటిగ్రేట్ చేసి రైతులకు ప్రయోజనకరంగా మార్చవచ్చునేది నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా నిరూపించారని సీఎం అభినందించారు. సహాయక సంఘాలను ఏర్పాటు: మానవ వనరులు సద్వినియోగం చేసుకునేలా ఛాంపియన్ ఫార్మర్ అనే వినూత్న ప్రయోగం బాగుందని ప్రశంసించారు. అమరావతిలోనే ఉండమని హిమాన్షును కోరానని కానీ ఓ జిల్లాలో ఇంపాక్ట్ కలిగిస్తానని కలెక్టరుగా వెళ్లి చక్కగా పని చేస్తున్నారన్నారు. రైతు సేవా కేంద్రం, స్వర్ణాంధ్ర విజన్ యూనిట్ల ద్వారా రైతులకు ప్రయోజనం కల్పించే ఇలాంటి విధానాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు అవగాహన కల్పించాలని సూచించారు. చాంపియన్ ఫార్మర్ల ద్వారా స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేయడమో లేదా ఎంఎస్‌ఎంఈలుగా తీర్చిదిద్దడమో చేయాలన్నారు. సీజనల్ పంటలతో పాటు హార్టికల్చర్ పంటలకు ఈ విధానాలను విస్తరించాలని రైతులకు వ్యయం తగ్గాలని అత్యధిక ఆదాయం అందాలని సీఎం అన్నారు. స్వర్ణాంధ్ర-2047 10 సూత్రాలపైనా కలెక్టర్ల సదస్సులో చర్చ జరిగింది. జీరో పావర్టీ, పాపులేషన్ మేనేజ్‌మెంట్, నైపుణ్యం-ఉపాధి కల్పన, నీటి భద్రత, అగ్రిటెక్, లాజిస్టిక్స్, ఇంధన నిర్వహణ, ప్రాడెక్టు పర్ఫెక్షన్, స్వచ్ఛాంధ్ర, డీప్ టెక్ అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. పీ4 ద్వారా జీరో పావర్టీ లక్ష్యాన్ని సాధించటంతో పాటు ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టం ద్వారా ఫ్యామిలీ కార్డు జారీ, ప్రజారోగ్యం తదితర అంశాలపై ప్రజెంటేషన్?లు ఇచ్చారు. రాష్ట్రంలో మాతాశిశు మరణాల రేటు తక్కువగా నమోదయ్యేలా కార్యాచరణ చేపట్టాలని సీఎం సూచించారు. ప్రజారోగ్యం కాపాడేలా పౌల్ట్రీ సహా ఇతర మాంసపు ఉత్పత్తుల్లో గ్రోత్ ప్రమోటర్లను నియంత్రించాలని ఆదేశించారు. రాష్ట్రంలో నీటి భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.

## 'పంచాయతీ ఎన్నికల ఫలితాలు మా రెండేళ్ల పాలనపై తీర్పుగా భావిస్తున్నాం

మొదటి పేజి తరువాయి

రాష్ట్రంలో 12,702 పైగా గ్రామ పంచాయతీలకు ఎన్నికలు పూర్తి అయ్యాయని తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా, ప్రజాస్వామ్యబద్ధంగా జరిగాయని చెప్పారు. ఎన్నికలు సజావుగా నిర్వహించిన అధికారులకు అభినందనలు తెలిపారు. పార్టీ విజయం కోసం కష్టపడిన కాంగ్రెస్? కార్యకర్తలందరికీ ధన్యవాదాలు చెప్పారు. 7,522 గ్రామ పంచాయతీలను కాంగ్రెస్? పార్టీ గెలిచిందని, 820 సర్పంచ్? స్థానాలను కాంగ్రెస్? రెబల్? అభ్యర్థులు గెలిచారని వివరించారు. 62 శాతం సర్పంచ్? స్థానాలను కాంగ్రెస్? పార్టీ గెలిచిందన్నారు. చాలా గ్రామాల్లో బీఆర్?ఎస్?, బీజేపీ కలిసి పని చేశాయని, సహకరించుకున్నాయని ఆరోపించారు. బీఆర్?ఎస్?, బీజేపీ కలిసి 33 శాతం సీట్లను గెలుచుకున్నాయని పేర్కొన్నారు. 87 శాసనసభ నియోజకవర్గాల్లో కాంగ్రెస్? ఆధిక్యం : '94 శాసనసభ నియోజకవర్గాల్లో పంచాయతీ ఎన్నికలు జరిగాయి. 87 శాసనసభ నియోజకవర్గాల్లో కాంగ్రెస్? ఆధిక్యం సాధించింది. బీఆర్?ఎస్? 6 నియోజకవర్గాల్లో మెజార్టీ స్థానాలు సాధించింది. ముథోల్? నియోజకవర్గంలో బీజేపీ అధిక స్థానాలు గెలిచింది. అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే ఇప్పుడు 21 నియోజకవర్గాల్లో ఆధిక్యం సాధించాం. రెండు ఉపఎన్నికల్లోనూ కాంగ్రెస్? స్పష్టమైన ఆధిక్యం సాధించాం. పేదలకు మేం అందిస్తున్న సంక్షేమ పథకాలే మా విజయానికి కారణం. సంక్షేమం, అభివృద్ధిని సమపాళ్లలో కొనసాగిస్తున్నాం. ఈ ఎన్నికల్లో ఎలాంటి అధికారిక దుర్వినియోగానికి ప్రభుత్వం పాల్పడలేదు. పూర్తిగా స్వేచ్ఛాయుత, ప్రజాస్వామ్య వాతావరణంలో ఎన్నికలు జరిగాయి.' అని సీఎం రేవంత్?రెడ్డి అన్నారు. సొంత పార్టీ ఎమ్మెల్యేలనే తమవారు కాదంటున్నారు : స్పీకర్? నిర్ణయంపై బీఆర్?ఎస్? నేతల మాటలు వారి అవగాహన రాహిత్యానికి నిదర్శనమేనని సీఎం రేవంత్?రెడ్డి అన్నారు. రాజ్యాంగంపై అవగాహన లేనట్లుగా బీఆర్?ఎస్? నేతలు మాట్లాడుతున్నారని ఆగ్రహించారు. సొంత పార్టీ ఎమ్మెల్యేలనే తమవారు కాదని బీఆర్?ఎస్? నేతలు అనటం హాస్యాస్పదమని అన్నారు. ప్రధాని మార్పు గురించి నాకు ఎలాంటి సమాచారం లేదని చెప్పారు. గాంధీ పేరును తొలగించడం దారుణం : ఉపాధి హామీ పథకానికి మహాత్మాగాంధీ పేరును తొలగించటం దారుణమని సీఎం రేవంత్?రెడ్డి ఆగ్రహించారు. కేంద్రంలోని బీజేపీ రాహుల్?గాంధీపై కోపంతో రాజకీయం చేస్తోందని ధ్వజమెత్తారు. గాంధీ అనే పేరు ఎక్కడా కనిపించకూడదని కేంద్రంలోని బీజేపీ దురాలోచన అని విమర్శించారు. 2029 ఎన్నికల్లోనూ ఇవే ఫలితాలు వస్తాయని, ఆ ఎన్నికల్లో కాంగ్రెస్? 2/3 వంతు సీట్లు, బీఆర్?ఎస్?-బీజేపీకి కలిపి 1/3 వంతు సీట్లు వస్తాయని జోస్యం చెప్పారు. బీఆర్?ఎస్?, బీజేపీ మధ్య అవగాహన భవిష్యత్? పొత్తుకు ఇదే నిదర్శనమని సీఎం రేవంత్?రెడ్డి తెలిపారు. ప్రాజెక్టులపై అసెంబ్లీలో కేసీఆర్‌తో చర్చకు సిద్ధం : కేసీఆర్? క్రియాశీల రాజకీయాల్లో ఉన్నప్పుడే ఓడించి అధికారంలోకి వచ్చామని సీఎం రేవంత్? రెడ్డి అన్నారు. గజ్వేల్? నియోజకవర్గంలో మెజార్టీ గ్రామపంచాయతీలు గెలిచామన్నారు. కేసీఆర్? క్రియాశీల రాజకీయాల్లో లేరని గజ్వేల్? ప్రజలు తీర్పు ఇచ్చారని తెలిపారు. కేసీఆర్ నాయకత్వాన్ని గజ్వేల్? నియోజకవర్గ ప్రజలు తిరస్కరించారని చెప్పారు. ప్రాజెక్టులపై అసెంబ్లీలో కేసీఆర్?తో చర్చకు సిద్ధమని సవాల్? విసిరారు. కృష్ణా, గోదావరి జలాలపై పూర్తి వివరాలతో కేసీఆర్? అసెంబ్లీకి రావాలన్నారు. కృష్ణా జాల్లో 299 టీఎంసీలకే ఒప్పుకుని సంతకం పెట్టిందెవరో ప్రజలకు తెలుసు అని అన్నారు. కృష్ణా బేసిన్?లో ఒక్క ప్రాజెక్టుకూ కేసీఆర్? అనుమతులు సాధించలేదన్నారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలపై అసెంబ్లీలో చర్చిస్తాం : మున్సిపాలిటీ, కార్పొరేషన్ల ఎన్నికలపైనా త్వరలో నిర్ణయం. అసెంబ్లీలో ప్రతిపక్షాలతో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. రిజర్వేషన్ల



అంశాన్ని కూడా సభలో చర్చించి ముందుకెళ్తాం. కేటీఆర్? కాంగ్రెస్? గురించి కాకుండా హరీశ్?రావు గురించి ఆలోచిస్తున్నారని దుయ్యబట్టారు. హరీశ్?రావు తన వెనకాల తవ్వుతున్నారని కేటీఆర్? ఆలోచిస్తున్నారని ఆరోపించారు. కేటీఆర్? వర్కింగ్? ప్రెసిడెంట్? అయ్యాక అన్ని ఎన్నికల్లోనూ ఆ పార్టీ ఓడిపోయిందని గుర్తు చేశారు. కేటీఆర్?ను తప్పించాలని హరీశ్?రావు వర్గం ఇప్పటికే ప్రచారం చేస్తోందన్నారు. కేటీఆర్? నాయకత్వాన్ని మార్చాలని హరీశ్?రావు ప్రయత్నం చేస్తున్నారని వివరించారు. హరీశ్?రావు ప్రయత్నాన్ని తిప్పి కొట్టేందుకే కేటీఆర్? పర్యటనలు చేస్తున్నారని సీఎం రేవంత్?రెడ్డి తెలిపారు. "ఈ ఫలితాలనే చూసే అద్భుతం అనుకుంటున్నారు. చాలా సంతోషం ఈ అద్భుతాలే 2029లోనూ కూడా రిపీట్? అవుతాయి. 2/3 వంతుల మెజార్టీతో మళ్లీ కాంగ్రెస్? అధికారంలోకి వస్తుంది. ప్రతిపక్ష నాయకుడిగా కేసీఆర్?ను లేఖ రాయమన్నాం. మూడో, నాలుగో రోజుల్లో కృష్ణా, గోదావరి నదుల జలాలకు సంబంధించి ఎవరు ఏం చేశారో కూలంకశంగా చర్చ చేద్దాం. పదేళ్ల వారి అన్యాయాన్ని, మాకు 299 టీఎంసీల నీళ్లు చాలు అని చెప్పి సంతకం చేసిన విషయాన్ని చర్చించేందుకు సిద్ధం. తెలంగాణకు కావాల్సిన జెక్టులను సాధించలేదు

## పల్లెపోరులో కాంగ్రెస్ జోరు - మూడు విడతలోనూ 2,246 స్థానాల్లో విజయం

మొదటి పేజి తరువాయి



31 జిల్లాల్లోని 12,733 పంచాయతీ సర్పంచి పదవులకు మూడు విడతల్లో ఎన్నికలు జరిగాయి. ఇందులో 7,010 స్థానాల్లో అధికార పార్టీ విజయం సాధించింది. 3,502 స్థానాల్లో బీఆర్?ఎస్? విజయం సాధించింది. బీజేపీ 688 స్థానాలు పొందగా ఇతరులు 1,505 స్థానాల్లో గెలిచారు.

తెలంగాణ పంచాయతీ ఎన్నికలు 2025 పూర్తి ఫలితాల కోసం ఈ లింక్?పై క్లిక్ చేయండి

మంత్రులు వ్యక్తిగత ప్రతిష్ఠగా తీసుకొని ఎక్కువ స్థానాల్లో పార్టీ మద్దతుదారులను గెలిపించుకునేందుకు కృషి చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్‌లో 180 పంచాయతీల్లో కాంగ్రెస్ మద్దతుదారులు 142చోట్ల, బీఆర్?ఎస్? 26 చోట్ల గెలిచాయి. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రాతినిధ్యం వహిస్తున్న మధిరలో 131కి 90 కాంగ్రెస్, 21 చోట్ల బీఆర్ఎస్? మద్దతుదారులు నెగ్గారు. మంత్రి పొంగులేటి నియోజకవర్గం పాలేరులో 134కి 91 కాంగ్రెస్‌కు, 32 బీఆర్ఎస్?కు దక్కాయి. మంత్రి తుమ్మల ప్రాతినిధ్యం వహిస్తున్న ఖమ్మంలో 37 పంచాయతీల్లో 25 సర్పంచి పదవులు కాంగ్రెస్‌కు, 11 బీఆర్ఎస్?కు దక్కాయి. మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యేగా ఉన్న హుజూర్‌నగర్‌లో 146 సర్పంచి పదవులకు 94 చోట్ల కాంగ్రెస్, 26 చోట్ల బీఆర్ఎస్? వారు నెగ్గారు. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న నల్గొండలో 114కి కాంగ్రెస్81, బీఆర్ఎస్? 28 స్థానాల్లో పాగా వేశారు. పొన్నం ప్రభాకర్ ప్రాతనిధ్యం వహిస్తున్న హుస్నాబాద్‌లో 171కి 88 కాంగ్రెస్, 52 చోట్ల బీఆర్ఎస్? మద్దతుదారులు నెగ్గారు. మహిళా ఓటర్లే ఎక్కువ : ఖమ్మం, నల్గొండ, హనుమకొండ, భద్రాద్రి, జగిత్యాల, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, మంచిర్యాల, నిజామాబాద్, పెద్దపల్లి, రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, సూర్యాపేట, యాదాద్రి జిల్లాల్లో కాంగ్రెస్ అధిక ఆధిక్యాలను పొందింది. అంతకు ముందు ఉదయం నుంచి ఓటర్లు తమ హక్కు ఉపయోగించుకున్నారు. మూడో విడతలో 85.77 % పోలింగ్ నమోదైంది. రెండో విడత కంటే ఇది 0.9 % తక్కువ. మూడు విడతల్లో కలిపి 85.30 % ఓట్లు పోల్? అయ్యాయి. మూడో విడతలోనూ యాదాద్రి భువనగిరి జిల్లాలోనే పోలింగ్ అత్యధికంగా 92.56 % నమోదైంది. ఇక్కడ మహిళలు (92.33) శాతం కంటే పురుషులు (92.79 శాతం) ఎక్కువగా ఓటు వేశారు. నిజామాబాద్‌లో అత్యల్పంగా 76.45 శాతం పోలింగ్ నమోదైంది. మూడో విడతలో మొత్తం ఓటర్లు 50,56,334 మందికి గాను 43,37,024 (85.77 శాతం) ఓట్లు పోలయ్యాయి. వారిలో మహిళా ఓటర్లే ఎక్కువ. మొత్తం 25,77,683 మహిళా ఓటర్లలో 85.96 % అంటే 22,15,683 మంది పోలింగ్‌లో పాల్గొన్నారు. పురుష ఓటర్లు 24,78,519 మంది కాగా 21,21,269 (85.59 శాతం) ఓట్లు పోల్ అయ్యాయి. 142 ఇతరుల్లో 72 (50.70 శాతం) మంది ఓట్లు వేశారు. ముగిసిన ఎన్నికల ప్రక్రియ : తెలంగాణ వ్యాప్తంగా అక్కడక్కడ చెదురుమదురు ఘటనలు మినహా అన్ని ప్రదేశాల్లో ఓటింగ్ ప్రశాంతంగా సాగింది. నిర్మల్ జిల్లా ముథోల్‌లో 10,232 మంది ఓటర్లు ఉన్నారు. మధ్యాహ్నం ఒంటి గంటలోపు 500 మంది వరకు ఓటర్లు వివిధ వార్డుల్లో వరుసలో ఉన్నారు. ఇక్కడ మధ్యాహ్నం 2.30 గంటలకు పోలింగ్ ముగిసింది. మూడో విడత పోలింగ్ సరళిని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్‌రెడ్డిలు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదినిలు వెబ్‌కాస్టింగ్ ద్వారా పరిశీలించారు. ఎన్నికలను సజావుగా నిర్వహించారని జిల్లా కలెక్టర్లు, అధికారులు, పోలింగ్ సిబ్బందిని సీఎస్ అభినందించారు. పోలీసులు విస్తృత బందోబస్తు నిర్వహించారని శివధర్‌రెడ్డి తెలిపారు. నవంబర్? 25 నుంచి మొదలైన ఎన్నికల ప్రక్రియ బుధవారంతో ముగిసింది.

## 2026 అసెంబ్లీ ఎన్నికల్లో మా పోటీ దుష్టశక్తి 'డీఎంకే'తోనే


మొదటి పేజి తరువాయి

సామాన్య ప్రజలు అనేక సమస్యలతో!

గురువారం ఈరోడ్‌లో నిర్వహించిన టీవీకే బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. దివంగత ఏఐఏడీఎంకే నేతలు ఎం.జి.రామచంద్రన్ (ఎంజీఆర్), జయలలితలు డీఎంకేను తరచూ దుష్టశక్తిగా పిలిచేవారని ఆయన గుర్తు చేశారు. అదే సంప్రదాయాన్ని తాము కూడా కొనసాగిస్తున్నట్లు స్పష్టం చేశారు. స్టాలిన్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విజయ్ విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయని, వ్యవసాయ రంగం నిర్లక్ష్యానికి గురవుతోందని ఆరోపించారు. రైతులు, సామాన్య ప్రజలు అనేక సమస్యలతో బాధపడుతున్నారని తెలిపారు.

### కరూర్ ఘటన తర్వాత!

సెప్టెంబర్ 27న కరూర్‌లో జరిగిన టీవీకే ర్యాలీ తర్వాత విజయ్ నిర్వహించిన తొలి బహిరంగ సభ ఇదే కావడం గమనార్హం. ఆ ర్యాలీలో జరిగిన తొక్కిసలాటలో 41 మంది మృతి చెందిన నేపథ్యంలో, ఆ తర్వాత ఆయన కాంచీపురంలో పరిమిత సంఖ్యలో నేతలు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. అలాగే పుదుచ్చేరి కేంద్ర పాలిత ప్రాంతంలో ఒక సభను నిర్వహించారు. అయితే తమిళనాడులో మాత్రం కరూర్ ఘటన తర్వాత నిర్వహించిన తొలి బహిరంగ సభ ఇదే. సీనియర్ నాయకుడు క్షేఏ సెంగొట్టయన్ ఇటీవల టీవీకేలో చేరడంతో ఈ సమావేశం మరింత ప్రాముఖ్యం సంతరించుకుంది. మాజీ



అన్నాడీఎంకే మంత్రి, పార్టీ ప్రముఖుడు అయిన సెంగొట్టయన్ 2025 నవంబర్ చివరలో తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి అధికారికంగా టీవీకేలో చేరారు. అంతకుముందు అన్నాడీఎంకే నుంచి బహిష్కరణకు గురయ్యారు.

### ఎవరికీ అభ్యంతరం చెప్పే హక్కు లేదు!

ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ తనపై కొంతమంది స్వార్థ రాజకీయాల కోసం ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. అయితే ప్రజల మద్దతుతో ఆ ప్రయత్నాలు విఫలమవుతాయని ధీమా వ్యక్తం చేశారు. దివంగత సీఎంలు సీఎన్ అన్నాదురై, ఎంజీఆర్?లు తమిళ ప్రజలందరికీ స్ఫూర్తి అని, వారు ఎవరి వ్యక్తిగత ఆస్తి కాదని విజయ్ స్పష్టం చేశారు. తమ రాజకీయ ప్రసంగాల్లో వారి పేర్లు ప్రస్తావించడంపై ఎవరికీ అభ్యంతరం చెప్పే హక్కు లేదని ఆయన నొక్కి చెప్పారు. డీఎంకే తప్పుడు ప్రచారాన్ని వ్యాప్తి చేస్తోందని, టీవీకే వృద్ధిని అడ్డుకోవడానికి "దుర్మార్గపు రాజకీయాలకు" పాల్పడుతోందని ఆరోపించారు. నీట్ మినహాయింపు, గ్యాస్ సిలిండర్ సబ్సిడీలు వంటి అంశాలను ప్రస్తావిస్తూ, డీఎంకే నిరంతర తప్పుడు ప్రచారాలను నిర్వహిస్తోందని ఆరోపణలు చేశారు. టీవీకే బలమైన రాజకీయ ప్రత్యామ్నాయంగా ఎదగకుండా నిరోధించడమే అధికార పార్టీ ఏకైక ఎజెండా అని విజయ్ అన్నారు. "నేను వికారమైన రాజకీయాలను అర్థం చేసుకోగలను, కానీ మేం అలాంటి రాజకీయాలను ఎప్పటికీ పాటించం" అని ఆయన నొక్కి చెప్పారు. టీవీకే దార్శనికతను హైలైట్ చేస్తూ, కాంచీపురం సమావేశంలో పార్టీ అధికారంలోకి వస్తే ఏమి చేయాలో స్పష్టంగా జాబితా చేసిందని విజయ్ అన్నారు. సంక్షేమ పథకాలపై తన వైఖరిని స్పష్టం చేస్తూ, సబ్సిడీలకు తాను వ్యతిరేకం కాదని, కానీ డీఎంకే ప్రజలను "ఓసీ" అని ముద్ర వేయడం ద్వారా వారి పరువు తీసేస్తున్నారని ఆరోపించడాన్ని ఆయన ఖండించారు. ఉచితంగా లేదా వేరొకరి ఖర్చుతో దీనిని ఉపయోగించాలని ఆయన అన్నారు. మరోవైపు, విజయ్ ర్యాలీలో తమిళగ వెట్రీ కజగం మద్దతుదారుడు స్పృహ కోల్పోయాడు. మద్దతుదారుడిని వెంటనే వైద్య సహాయం కోసం అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు. అతడి గురించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# సంపాదకీయం

## బహిష్కరణ వ్యతిరేక చట్టం కావాలి

భారతదేశంలో కులం ఒక సామాజిక అవశేషం కాదు. అది ఇప్పటికీ చురుకైన రాజకీయ ఆయుధం. గ్రామాల్లో కుల పంచాయతీల రూపంలో, పట్టణాల్లో కమ్యూనిటీ సంఘాల పేరుతో, రాజకీయాల్లో ఓటు బ్యాంకులుగా కులం ఈ దేశ పౌరుల జీవితాలను నిత్యం నియంత్రిస్తోంది. ఈ నియంత్రణకు అత్యంత క్రూరమైన రూపం సామాజిక బహిష్కరణ. ఒక వ్యక్తిని లేదా కుటుంబాన్ని సమాజం నుంచి కాదు, జీవితం నుంచే వెలివేయడం. ఈ అణచివేతను నేరంగా ప్రకటిస్తూ కర్ణాటక ప్రభుత్వం తీసుకువచ్చిన 'కర్ణాటక సోషల్ బాయ్‌కాట్ (ప్రివెన్షన్, ప్రొహిబిషన్ అండ్ రిడ్రస్సల్) బిల్లు%-%2026'ను ఆహ్వానించాల్సిందే! సామాజిక బహిష్కరణ అంటే పెళ్లిళ్లకు రానీయకపోవడం, దేవాలయాల్లో అడుగు పెట్టనీయకపోవడం, నీళ్లు వాడనీయకపోవడం, చివరకు శ్మశానంలో శవాన్ని పాతిపెట్టనీయకపోవడం వరకూ విస్తరించిన క్రూరత్వం. ప్రేమ వివాహాలు, భూమి వివాదాలు, పంచాయతీ ఎన్నికల సందర్భాల్లో కుటుంబాలపై బహిష్కరణలు విధించిన ఘటనలు ఈ చట్టం ఎందుకు అవసరమో స్పష్టంగా చూపిస్తున్నాయి. కుల పంచాయతీలు, కమ్యూనిటీ పెద్దలు విధించే బహిష్కరణలు అక్రమమనీ, వాటికి పాల్పడితే మూడేళ్ల జైలు, లక్ష రూపాయల జరిమానా విధిస్తామనీ ఈ బిల్లు చెబుతోంది. ప్రతి జిల్లాలో సోషల్ బాయ్‌కాట్ ప్రొహిబిషన్ ఆఫీసర్, పోలీసులకు కేసులు నమోదు చేసే అధికారం... ఇవన్నీ కాగితాల మీద ధైర్యమైన ఏర్పాట్లే. కానీ అసలు ప్రశ్న ఒక్కటే: ఈ చట్టాన్ని అమలు చేసే వ్యవస్థ కులానికి అతీతమా? సామాజిక బహిష్కరణకు గురైన వ్యక్తి న్యాయం కోసం ముందుకు రావాలంటే, ముందుగా తన కులానికి, తర్వాత తన గ్రామానికి, చివరకు తన జీవనాధారాలకే ఎదురు నిలవాల్సిన పరిస్థితి ఉంటుంది. ఇలాంటి స్థితిలో బతుకే పణంగా పెట్టి పోలీస్ స్టేషన్ తలుపు తడితే అప్పుడు పోలీసులు ఎవరి వైపు నిలుస్తారు%-% బాధితుడి వైపా? లేక అదే కుల నాయకుడు, అదే ఎమ్మెల్యే, అదే మంత్రి వైపా? భారతదేశంలో చట్టాలు సమస్య కాదు. అమలు చేసే వ్యక్తుల నైతికతే అసలు సమస్య. అదే కుల పంచాయతీలకు రాజకీయ రక్షణ, అదే ఎన్నికల వేళ కుల నాయకులతో ఒప్పందాలు, అదే అధికారులకు బదిలీ భయం. ఈ వ్యవస్థ మారకపోతే ఈ చట్టం కూడా భయపెట్టే శీర్షికగా మాత్రమే మిగిలిపోతుంది. ఈ నేపథ్యంలో తెలంగాణ వాస్తవాన్నీ తప్పక ప్రశ్నించాలి. దళితులు, బీసీలు, మహిళలపై దాడులు, కుల బహిష్కరణలు జరుగుతున్నప్పటికీ ఇక్కడి ఎస్సీ, ఎస్టీ, బీసీ కమిషన్లు ఎందుకు మౌనంగా ఉన్నాయి? ఇవి కుల చేర్పులకు%-%తొలగింపులకు పరిమితమైపోయాయి తప్ప, కుల అణచివేతను ఎదుర్కొనే సంస్థలుగా వ్యవహరించడం లేదు. రాష్ట్రస్థాయి కులసంఘాలతో సమావేశాలు ఏర్పాటు చేయవలసిందిగా ఎస్సీ%-%ఎస్టీ కమిషన్‌కు, బీసీలపై దాడులు, కుల బహిష్కరణల నివారణకు బీసీ సామాజిక రక్షణ చట్టం అవసరమని బీసీ కమిషన్ వారికి కులనిర్మూలన వేదిక వినతిపత్రాలు సమర్పించింది. ఎస్సీ%-%ఎస్టీ కమిషన్, బీసీ కమిషన్‌ల సంయుక్త చర్చను కోరినప్పటికీ స్పందన లేకపోయింది. కర్ణాటకలో సామాజిక బహిష్కరణ చట్టం తీసుకువచ్చిన కాంగ్రెస్ పార్టీ, తెలంగాణలో అదే ధైర్యం ఎందుకు చూపడం లేదు? ఆంధ్రప్రదేశ్‌లో బీసీ సామాజిక రక్షణ చట్టం గురించి ప్రకటనలు వస్తుంటే, తెలంగాణ ప్రభుత్వం ఎందుకు మౌనం వహిస్తోంది? సమాధానం స్పష్టం. కుల రాజకీయాలే అధికార పార్టీల ఓటు బ్యాంకులు. కుల వ్యవస్థను ప్రశ్నిస్తే రాజకీయంగా నష్టం వస్తుందనే భయం. అందుకే చట్టాలు వస్తాయే తప్ప అమలు ఉండదు. ప్రకటనలు ఉంటాయి, కానీ సంకల్పం ఉండదు. సామాజిక బహిష్కరణ చట్టం అమలైతే మాత్రం చరిత్ర సృష్టిస్తుంది. నిజానికి చట్టం కన్నా, కుల ఆధారిత రాజకీయాలకు వ్యతిరేక రాజకీయ సంకల్పమే అసలైన పరిష్కారం. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాలు కూడా సామాజిక బహిష్కరణను నేరంగా ప్రకటించే చట్టాలు తీసుకురావడం అవసరం.

# పెద్ద చిక్కులకు అణు పరిష్కారాలు



ప్రపంచవ్యాప్తంగా ఆహార అభద్రత పెరుగుతోంది. క్యాన్సర్ల దాడి తీవ్రమవుతోంది. నీటి వనరులు కాలుష్యం బారిన పడుతున్నాయి. పర్యావరణం తీవ్రంగా దెబ్బతింటోంది. ఇలాంటి ఎన్నో సమస్యలకు మేలిమి పరిష్కారంగా అణుశక్తి నిలుస్తుందన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో పౌర అణు రంగంలో ప్రైవేటు పెట్టుబడులను ప్రోత్సహించాలని కేంద్రం సంకల్పించింది. దీనికి సంబంధించిన బిల్లు నిన్న లోక్‌సభ ఆమోదం పొందింది. ఇండియా 2047 నాటికి కర్బన ఉద్గారాల తటస్థత సాధించాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో పునరుత్పాదక ఇంధన వనరులపై ప్రత్యేక దృష్టి సారించింది. అయితే, ఆర్థిక వ్యవస్థ విస్తరించేకొద్దీ సంప్రదాయ ఇంధన వనరులు పెద్దమొత్తంలో అవసరమవుతాయి. వాటి వల్ల కాలుష్యం పెరిగిపోతుంది. అందుకే, అణు విద్యుత్ రంగంపై కేంద్రం దృష్టిపెట్టింది. దేశీయంగా అణు రంగం ప్రభుత్వం చేతిలోనే ఉంది. ఆ నిబంధనలను సడలించి ప్రైవేటు, విదేశీ పెట్టుబడులకు ద్వారాలు తెరిచేందుకు కేంద్రం అణుశక్తి బిల్లును తీసుకొచ్చింది. పౌర అవసరాలకు తగినట్లు ఈ రంగాన్ని పూర్తిగా నిర్వచించే లక్ష్యంతో కొత్త బిల్లుకు 'శాంతి' అని పేరు పెట్టింది. దేశ భావి ఇంధన అవసరాలను తీర్చడంలో ఇదికీలకం కాగలదు. ముఖ్యంగా 2047 నాటికి 100 గిగావాట్ల అణు శక్తి సామర్థ్యాన్ని సాధించాలన్న ఇండియా లక్ష్యానికి ఇది ఎంతగానో అక్కరకొస్తుంది. పైగా ఆరోగ్య సంరక్షణ నుంచి పరిశ్రమల దాకా, వ్యవసాయం నుంచి పర్యావరణ పరిరక్షణ వరకు అణుశాస్త్రం, సంబంధిత సాంకేతికతల వినియోగం విస్తృతమవుతున్న నేపథ్యంలో కేంద్రం నిర్ణయం కొత్త మార్పులకు శ్రీకారం చుట్టనుంది.

### బహుళ ప్రయోజనాలు

వాతావరణ మార్పుల నివారణకు శుద్ధ, విశ్వసనీయ, చవకైన ఇంధనాల ప్రాధాన్యం పెరుగుతోంది. ఈ నేపథ్యంలో ప్రపంచ దేశాలకు అణుశక్తి ఆశాదీపంలా మారింది. త్రీ మైల్ ఐలాండ్ (1979), చెర్నోబిల్ (1986), ఫుకుషిమా (2011) అణు కేంద్రాల్లో ప్రమాదాల తరవాత భద్రతా ప్రమాణాలు బలోపేతమయ్యాయి. దాంతో అణుశక్తిని ఇప్పుడు వాతావరణ మార్పులను ఎదుర్కొనే సుస్థిర పరిష్కారంగా భావిస్తున్నారు. ఈ క్రమంలో ఆసియాలో కొత్త రియాక్టర్ల నిర్మాణం పెరగడం అణుశక్తి పునరుద్ధరణకు సంకేతంగా నిలుస్తోంది. చిన్న మాడ్యులర్ రియాక్టర్లు (ఎస్ఎంఆర్‌లు), అధునాతన ప్రెజరైజ్డ్ వాటర్ రియాక్టర్లు (పీడబ్ల్యూఆర్‌లు) నీటిలో ఉప్పు తొలగింపు, వైద్య రేడియో ఐసోటోప్‌ల తయారీకి ఊతమిస్తున్నాయి. గత దశాబ్దకాలంలో వైద్యంలో అణుశాస్త్ర వినియోగం అధికమైంది. క్యాన్సర్ చికిత్స, నిర్ధారణలో రేడియేషన్ సాంకేతికత బాగా అక్కరకొస్తోంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కల ప్రకారం విశ్వవ్యాప్తంగా క్యాన్సర్ మరణాల్లో 70శాతం అభివృద్ధి చెందుతున్న దేశాల్లోనే సంభవిస్తున్నాయి. చికిత్స సదుపాయాల లేమే దానికి ప్రధాన కారణం. ఈ దుస్థితిని నివారించడానికి రేస్ ఆఫ్ హోప్ అనే కార్యక్రమాన్ని అంతర్జాతీయ అణుశక్తి సంఘం(ఐఏఈఏ) ప్రారంభించింది. దీని ద్వారా క్యాన్సర్ చికిత్సలో అసమానతలను తగ్గించడానికి రేడియో థెరపీ, వైద్య ఇమేజింగ్ పరికరాలు, శిక్షణ సదుపాయాలు కల్పిస్తోంది. ఆహార పదార్థాల సురక్షిత నిల్వ, పరిశ్రమల్లో పదార్థ పరీక్షలు వంటి వాటిలోనూ అణు సాంకేతికత ఉపయోగపడుతోంది. ప్రపంచ ఆహార, వ్యవసాయ సంస్థ అంచనాల ప్రకారం విశ్వవ్యాప్తంగా ఉత్పత్తి అయ్యే ఆహారంలో మూడో వంతు వృథా అవుతోంది. మరోవైపు ప్రపంచంలో 70 కోట్ల మందికి పైగా ఆకలితో అలమటిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఐఏఈఏ అణు సాంకేతికత ద్వారా 'ఆటమ్స్ ఫర్ ఫుడ్' కార్యక్రమం కింద పంటల నిల్వ సామర్థ్యాన్ని పెంచడానికి తోడ్పడుతోంది. కీటకాల నియంత్రణకు సూచనలిస్తోంది. పంట ఉత్పాదకత, పోషకాహార భద్రత పెంపు, వాతావరణ అనుకూల పంటల అభివృద్ధి వంటి అంశాల్లో సహకారం అందిస్తోంది. అణు శాస్త్రాన్ని ఉపయోగించి ప్రపంచవ్యాప్తంగా ఆహార భద్రతను మెరుగుపరచడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం. నీటి వనరుల నిర్వహణ, భూగర్భ జలాల పరిశీలన, ఖనిజ సంపదల అన్వేషణ, ప్లాస్టిక్ కాలుష్య నియంత్రణ వంటి వాటిలోనూ అణు సాంకేతికత ఉపయోగపడుతోంది. ఘనాలో ఐసోటోప్ హైడ్రాలజీ సాంకేతికత ద్వారా భూగర్భ జల ప్రవాహాన్ని గుర్తిస్తున్నారు. న్యూ టెక్ ప్లాస్టిక్స్ కార్యక్రమం కింద ఐఏఈఏ ప్లాస్టిక్ కాలుష్యాన్ని గుర్తించి, పునశ్శుద్ధి పద్ధతులను అభివృద్ధి చేస్తోంది. జంతువుల ద్వారా మనుషులకు సంక్రమించే వ్యాధుల సమర్థ నియంత్రణకు 'జోడియాక్' అనే కార్యక్రమాన్ని ఐఏఈఏ ప్రారంభించింది. ఇందులో భాగంగా సుమారు 100 దేశాల ప్రయోగశాలల సిబ్బందికి శిక్షణ ఇచ్చింది. భవిష్యత్తులో దండెత్తే మహమ్మారులను నివారించడం, ప్రజారోగ్య భద్రతను అణుశాస్త్ర సహకారంతో బలోపేతం చేయడం 'జోడియాక్' ప్రధాన లక్ష్యం.

### అంతర్జాతీయ సహకారం కీలకం

ఐఏఈఏ మంత్రిత్వ స్థాయి సమావేశాలు, సాంకేతిక సహకార కార్యక్రమాలు ప్రపంచవ్యాప్తంగా అణు సాంకేతికత రంగంలో పురోగతిపై చర్చించడానికి, భద్రతా ప్రమాణాలను రూపొందించడానికి తోడ్పడుతున్నాయి. అణు సాంకేతికత ద్వారా సామాజిక-ఆర్థిక ప్రయోజనాలను పెంపొందించడానికి అవి ఉపయోగపడుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా అణు భద్రతను బలోపేతం చేయడానికి ఐఏఈఏ ప్రధాన వేదికగా పనిచేస్తోంది. అణు సాంకేతికత ఉపయోగాలు విస్తృతమవుతున్న నేపథ్యంలో అవి సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో సగానికి పైగా నేరుగా, మిగతా వాటిని పరోక్షంగా ప్రభావితం చేస్తాయని నిపుణులు చెబుతున్నారు. ప్రగతి లక్ష్యాల సాధనలో అణుశాస్త్రం మరింత కీలక పాత్ర పోషించాలంటే పలు చర్యలు తీసుకోవాలని వారు సూచిస్తున్నారు. ముందుగా అణు రంగంలో అంతర్జాతీయ సహకారాన్ని పెంచాలి. అణు వ్యర్థాల నిర్వహణకు బలమైన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసుకోవాలి. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో అణు నిపుణులను తయారు చేసుకోవాలి. ప్రజల్లో అణు శాస్త్రంపై అవగాహన పెంచి, భయాలను తొలగించాలి. అలాగే అణు సాంకేతకతల ద్వారా ప్రపంచానికి తలెత్తే సవాళ్లను ఎలా ఎదుర్కోవాలన్న దాని గురించి అన్ని దేశాలు చర్చలు జరపడమూ అత్యవసరం.

# ముప్పు ముంగిట్లో హిమాలయాలు



హిమాలయాల్లో తరచూ ఉత్పాతాలు సంభవిస్తుండటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. మితిమీరిన మానవ కార్యకలాపాలు హిమాలయ పర్యావరణాన్నీ జీవావరణాన్నీ మార్చేస్తుండటమే ఈ విపత్తులకు మూలకారణం. వాటి ధాటికి హిమాచల్‌ప్రదేశ్ ఏదో ఒకరోజు అదృశ్యమైపోయినా ఆశ్చర్యం లేదని సుప్రీంకోర్టు ఇటీవల వ్యాఖ్యానించడం పరిస్థితి తీవ్రతకు అద్దం పట్టేదే! అభివృద్ధి పేరిట హిమాలయ ప్రాంతంలో మానవ కార్యకలాపాలు ఉద్ధృతంగా సాగుతున్నాయి. దాంతో అక్కడి పర్యావరణ, జీవావరణ వ్యవస్థలు దారుణంగా దెబ్బతింటున్నాయి. పర్యవసానంగా తరచూ వరదలు పోటెత్తడంబీ మట్టిపెళ్లలు, కొండచరియలు విరిగిపడి తీవ్ర ప్రాణ, ఆస్తి నష్టం సంభవించడం పరిపాటిగా మారింది. ఇలాంటి తరుణంలో హిమాచల్‌ప్రదేశ్ పట్టణ, గ్రామీణ ప్రణాళికా విభాగం గ్రీన్‌జోన్‌గా ప్రకటించిన ప్రాంతంలో నిర్మాణాలు చేపట్టరాదని మొన్న జూన్‌లో రాష్ట్ర హైకోర్టు ఆదేశించింది. దీన్ని సవాలు చేస్తూ ఒక హోటల్ గ్రూపు సుప్రీంకోర్టుకు వెళ్లగా, సర్వోన్నత న్యాయస్థానం తీవ్రంగా ఆక్షేపించింది. 'ప్రకృతి విధ్వంసం వల్ల జీవనదులకు పుట్టిల్లయిన హిమాలయాల్లోనూ నీటి కొరత ఏర్పడుతోంది. పర్యాటకుల తాకిడిని తట్టుకోవడానికి నాలుగు వరసల రోడ్లు, సొరంగాలు, బహుళ అంతస్థుల భవనాలు నిర్మిస్తున్నారు. దీంతో జీవావరణ సమతూకం దెబ్బతిని, వనరులపై ఒత్తిడి పెరుగుతోంది' అని న్యాయమూర్తులు వ్యాఖ్యానించడాన్ని ఇక్కడ గమనించాలి. హైకోర్టు ఉత్తర్వుల్లో తాము జోక్యం చేసుకునేదేమీ లేదని సుప్రీం తేల్చిచెప్పడం ఆహ్వానించదగ్గ పరిణామం.

### ఆదాయమే సర్వస్వం కాదు...

కొంతకాలంగా హిమాలయాల్లో పర్యాటకుల తాకిడి పెరుగుతోంది. టూరిస్టులు వదలివెళ్లిన చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు అక్కడి పర్వతాల్లో విపరీతంగా పేరుకుపోతున్నాయి. మరోవైపు, ఆ ప్రాంతంలో జలవిద్యుత్కేంద్రాల నిర్మాణం జోరుగా సాగుతోంది. ఈ ప్రాజెక్టుల పరిసరాల్లోని ప్రజలు నీటి ఎద్దడినీ, మట్టిపెళ్లల బెడదనూ ఎదుర్కొంటున్నారు. నేలలో భారీ పగుళ్లు ఏర్పడి ఆవాసాలు దెబ్బతింటున్నాయి. వీటన్నింటినీ గమనించిన సుప్రీంకోర్టు- జలవిద్యుత్ ప్రాజెక్టుల వల్ల హిమాలయ జీవనదులు చిన్నపాటి నీటిపాయల్లా మారిపోతున్నాయనీబీ కనీసం ప్రాజెక్టుల నుంచైనా నీటిని విడుదల చేయడం లేదని విస్మయం వ్యక్తం చేసింది. ఆదాయమే సర్వస్వం కాదు... ఇకపై హిమాచల్‌లో విధ్వంసాలు జరగకుండా చూడాలంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు బాధ్యతను గుర్తుచేసింది న్యాయపాలిక. వాతావరణ మార్పుల కారణంగా హిమాలయాల్లో వేడి పెరిగిపోతూ హిమనదాలు కరిగిపోతున్నాయి. దాంతో దట్టమైన హిమాలయ అరణ్యాలు క్రమంగా పలుచబడిపోతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో అక్కడ విద్యుత్కేంద్రాలు, రహదారుల నిర్మాణంలో పాటించాల్సిన పర్యావరణ నిబంధనలను తుంగలో తొక్కుతున్నారు. భారీ మౌలిక వసతుల ప్రాజెక్టులతో పాటు సొరంగాల తవ్వకాలను జోరుగా చేపడుతున్నారు. ఇలాంటి నిర్మాణాల వల్ల లాభంకన్నా నష్టమే ఎక్కువ. కశ్మీర్, హిమాచల్, ఉత్తరాఖండ్‌లకు పర్యాటకులతోపాటు తీర్థయాత్రికులూ పోటెత్తుతున్నారు. అమర్‌నాథ్, వైష్ణోదేవి యాత్రలకు దేశవ్యాప్తంగా అనేక మంది తరలివెళ్తున్నారు. ఈ క్రమంలో ఉత్తరాఖండ్ హిమాలయాల్లో చార్‌ధామ్ యాత్రకు పెద్దయెత్తున కొండలు తవ్వి రహదారుల నిర్మాణం చేపట్టారు. వీటిపై తరచూ కొండచరియలు విరిగిపడుతుంటే దారులను పదేపదే మూసేయాల్సి వస్తోంది. సున్నిత ప్రాంతాల్లో రోడ్లు, హోటళ్లు, ఇతర వసతుల నిర్మాణం పెంచడం వల్ల అసలుకే మోసం వస్తోంది. రిషిగంగ నదికి 2021లో భారీగా వరద పోటెత్తడంతో దిగువనున్న జల విద్యుత్కేంద్రాలను మట్టి, రాళ్లు దెబ్బతీశాయి. 2023లో సిక్కింలో తీస్తానదికి ఉద్ధృతంగా వరద వచ్చి తీస్తా-3 డ్యామ్‌కు నష్టం కలిగించింది. చాలా వంతెనలు కొట్టుకుపోయాయి. 55మంది మరణించగా, వేలమంది నిర్వాసితులయ్యారు. పెరుగుతున్న వేడికి హిమనదాలు వేగంగా కరుగుతూ అక్కడి జల విద్యుత్కేంద్రాలకు దండిగా నీటిని అందిస్తున్నాయి కానీ, అవి పూర్తిగా కరిగిపోయాక నీటి కొరత ఏర్పడటం తథ్యం!

భవిష్యత్తులో మరింత తీవ్రంగా...

హిమాలయాల్లో ఉష్ణోగ్రత 2050కల్లా సగటున 1-2 డిగ్రీల వరకు పెరగవచ్చు. ఫలితంగా హిమాలయాల నుంచి దిగువకు ప్రవహించే నదుల్లో నీటి ప్రవాహం కొంతకాలం పెరిగినా, తరవాత తగ్గుముఖం పట్టవచ్చు. తరచూ భారీ వర్షాలు కురవడం వల్ల పెద్దయెత్తున నీరు, బురద కిందకు వచ్చి జల విద్యుత్కేంద్రాలకూ జనావాసాలకూ ముప్పు తెచ్చిపెడతాయి. 2100కల్లా ఉత్తరాఖండ్ వంటి చోట్ల హిమనదాలు 70-99శాతం దాకా కరిగిపోతాయని అంచనా. శిఖరాలు, లోయలుండే హిమాలయ ప్రాంతం రహదారులు, భారీ విద్యుత్కేంద్రాల నిర్మాణానికి అనువైనది కానేకాదు. కొండలను తొలిచి సొరంగాలు నిర్మించడం బండరాళ్లు, మట్టిపెళ్లలు విరిగిపడటానికి దారితీస్తుంది. పెరిగిన వాహనాల రద్దీ వాయు కాలుష్యాన్ని పెంచుతుంది. రైళ్ల రాకపోకలు నేల కదలిపోవడానికి దారితీస్తాయి. జలవిద్యుత్కేంద్రాల సమీపంలో నేల కుంగిపోవడం జోషీమఠ్ ప్రాంతంలో చూశాం. పర్యావరణానికి జరుగుతున్న నష్టాన్ని ప్రభుత్వాలు దృష్టిలో పెట్టుకుని హిమాలయాల్లో సుస్థిరాభివృద్ధి నమూనాను అనుసరించాలి.

# పాఠశాలల్లో పంతుళ్లతో పర్యవేక్షణలా...?



ఉపాధ్యాయుడు అంటే విద్యార్థులకు జ్ఞానం, నైపుణ్యాలు,మంచి అలవాట్లు నేర్పే వ్యక్తి. దేశ భవిష్యత్తుకు పునాది వేసే కీలక పాత్రధారి. విద్యార్థులకు సరైన మార్గంలో నడిపించే దీపస్తంభం లాంటివారు.వ్యక్తిత్వాన్ని,నైతిక విలువలను తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తారు.దేశ భవిష్యత్తుకు పునాది వేసి, వారిని మంచి పౌరులుగా తీర్చిదిద్దడంలో సహాయపడతారు. విద్యార్థులలో ఉత్తమమైన లక్షణాలను ప్రోత్సహించి, దేశానికి సేవ చేసేలా ప్రేరేపించే మార్గదర్శకులు ఉపాధ్యాయులు. కానీ నేటి విద్యావ్యవస్థలో ఉపాధ్యాయుడి యొక్క స్థానం ప్రశ్నార్థకం ఉపాధ్యాయుడి ప్రథమ కర్తవ్యం గా భావించే బోధన తప్ప నేటి ఉపాధ్యాయుడు మిగిలిన కార్యక్రమాలన్నీ నిర్వహించడం ఆలోచించాల్సిన విషయం. చివరకు ఉపాధ్యాయులచే పర్యవేక్షణ బాధ్యతలు కూడా నిర్వర్తింపజేయడం కేవలం తెలంగాణ ప్రభుత్వానికే చెల్లిందనడంలో అతిశయోక్తి లేదు. సాక్షాత్తు తెలంగాణ ముఖ్యమంత్రివర్యులు అనుముల రేవంత్ రెడ్డి గారి విద్యాశాఖ మంత్రిగా ఉన్న తరుణంలో ఇటువంటి దుస్థితి నెలకొనడం శోచనీయం.

మాపై టీచర్ల చేతే పర్యవేక్షణా?

పాఠశాలల పర్యవేక్షణను విద్యాశాఖ అధికారులు, డిప్యూటీ డిఈవోలు, మండల విద్యాధికారులు చేపట్టాల్సి ఉండగా రాష్ట్ర విద్యాశాఖ టీచర్లతో పాఠశాలల పర్యవేక్షణ చేయించాలని నిర్ణయించి అందుకు అనుగుణంగా ఉత్తర్వులు జారీచేయడమే ఉపాధ్యాయవర్గంలో వ్యతిరేకతకు కారణమైనది. నిజానికి పాఠశాలల పర్యవేక్షణకు ఇప్పటికే విద్యాధికారులు, డీఈవోలు డిప్యూటీ విద్యాధికారులు, మండల విద్యాధికారులతో పాటు మండల నోడల్ ఆఫీసర్లు, కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు ఉండగా అది చాలదన్నట్లు మళ్ళీ కొత్తగా ఉపాధ్యాయుల బృందంతో పర్యవేక్షణలు చేయించటమేమిటని ఉపాధ్యాయ సంఘాలు,79 సంవత్సరాల చరిత్ర గల స్టేట్ టీచర్స్ యూనియన్ అభ్యంతరం వ్యక్తం చేసింది.

బోధనకు చాలా దూరంగా టీచర్లు

ఇప్పటికే చాలామంది ఉపాధ్యాయులు డిప్యూటేషన్, ఫారిన్ సర్వీసుల పేర్లతో మండల విద్యా వనరుల కేంద్రం నుండి పాఠశాల విద్యాశాఖ కార్యాలయం వరకు బడులకు, బోధనకు దూరంగా పనిచేస్తున్నారు.మళ్ళీ పర్యవేక్షణ పేరుతో రాష్ట్రవ్యాప్తంగా సుమారు రెండు వేలకు పైగా టీచర్లను బోధనకు దూరం చేయడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నిస్తున్నారు. పర్యవేక్షణను వద్దనడంలేదు కానీ పర్యవేక్షణ ఎవరు చేయాలో వారే చేయాలిగానీ టీచర్లను పర్యవేక్షణకు పంపడంవల్ల ఆ ఉపాధ్యాయులు బోధనకు దూరం అవుతారని తద్వారా ఆ పాఠశాల విద్యార్థులకు అన్యాయం జరుగుతుందని ఇటువంటి అనాలోచిత ఉత్తర్వులను వెనక్కు తీసుకోవాలని ఎస్టీయూ ఇప్పటికే అధికారులకు ప్రాతినిధ్యం చేసినది.

సగంపైగా బోధనేతర పనులు

ఇప్పటికే పాఠశాలలో ఉపాధ్యాయులు రోజులో సగానికి పైగా బోధనేతర పనులతో సతమవుతున్నారు. విద్యార్థులకు ఫెసియల్ రికగ్నిషన్ యాప్ ద్వారా హాజరు,రాగి జావా,మధ్యాహ్న భోజనం,అల్పాహారం పంపిణీ అధికారులు అడిగే వివిధరకాల ప్రొఫార్మాలను నింపడం పంపడం తోటే సమయం సరిపోతుంది. ఇప్పుడు పర్యవేక్షణ పేరుతో కొంతమంది ఉపాధ్యాయులను నియమించడంతో ఉన్న ఉపాధ్యాయులపై అదనపు భారం పడనుంది. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందకుండా పోతుంది.

టీచర్ల కొరత.. భర్తీ ఎప్పుడు

ఉపాధ్యాయులకు ప్రమోషన్లు ఇచ్చి,నూతన ఉపాధ్యాయుల నియామకం చేపట్టిన ప్రభుత్వం డిప్యూటీ విద్యాధికారులు, యం ఈ వోల పోస్టుల భర్తీకై తగిన నిర్ణయం తీసుకోవాలి. పక్క తెలుగు రాష్ట్రంలో వియమించినట్లు పరిపాలనకు ఒక అధికారి, అకడమిక్‌కు ఒక అధికారి అన్నట్లు ఇద్దరు యంఈవోలను నియమించాలి.ఉమ్మడి సర్వీసు రూల్స్ పేరుతో జాప్యం చేయడం వల్ల విద్యాశాఖకు తీరనినష్టం చేకూరుతుంది. ఇప్పటికే ఉన్నత పాఠశాలల్లో సబ్జెక్టు టీచర్ల కొరత ఉన్నది. ఇప్పుడు పర్యవేక్షణ పేరుతో మరికొంతమంది పాఠశాల్లో బోధనకు దూరమవుతారనేది వాస్తవం ఇప్పటికైనా గౌరవ ముఖ్యమంత్రి గారు చొరవ తీసుకుని ఇప్పుడిప్పుడే గాడిన పడుతున్న విద్యావ్యవస్థను

## బాధితులకు 3 లక్షల 25 వేల రూపాయల అందజేత...



సికింద్రాబాదఆకాంక్ష డిసెంబర్ 18: సికింద్రాబాద్ నియోజకవర్గ పరిధిలోని మోండా డివిజన్ కుమ్మరిగూడకు చెందిన రాగి రమేష్ సతీమణి లక్ష్మీ అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, వైద్య ఖర్చుల భారం కారణంగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ని సంప్రదించారు. బాధిత కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న ఎమ్మెల్యే తన కార్యాలయం నుంచి ప్రభుత్వానికి %రూజ% మంజూరు కోసం దరఖాస్తు చేశారు. ప్రభుత్వ అనుమతితో 3 లక్షల 25 వేల రూపాయల %రూజ% మంజూరు కాగా, గురువారం పికెట్‌లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బాధిత దంపతులకు %రూజ% పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ, లక్ష్మీ త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో జీవనం సాగించాలని ఆకాంక్షించారు. పేద ప్రజల ఆరోగ్య రక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, చికిత్స విషయంలో ఎలాంటి అవసరం వచ్చినా నిమ్స్ వైద్యులతో తాను స్వయంగా మాట్లాడి సహకారం అందిస్తానని భరోసా ఇచ్చారు. ప్రజల కష్టాల్లో ప్రభుత్వ సహాయం సకాలంలో అందేలా కృషి చేయడమే తమ బాధ్యత అని పేర్కొన్నారు. %రూజ% అందజేత కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతోష్ యాదవ్, మురళీ ముదిరాజ్, నాగరాజు, మురళీ తదితరులు పాల్గొన్నారు. బాధిత కుటుంబం ఎమ్మెల్యేకు మరియు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## గణతంత్ర వేడుకలకు ఆహ్వానం...

### చిరు వ్యాపారి బాలసాని నిర్మలకు బీజేపీ ఘన సత్కారం..




యైటింక్లైయిన్ కాలనీ. ఆకాంక్ష డిసెంబర్ 18: పెద్దపల్లి జిల్లా యైటింక్లైయిన్ అల్లూరు ప్రాంతానికి చెందిన చిరు వ్యాపారి బాలసాని శ్రీమతి నిర్మల కి జనవరి 26న న్యూఢిల్లీలో నిర్వహించనున్న గణతంత్ర వేడుకల్లో పాల్గొనేందుకు కేంద్ర ప్రభుత్వం తరపున ఆహ్వానం రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఆమెను ఘనంగా సత్కరించారు. పీఎం స్వనిధి పథకం ద్వారా రుణాలు పొందిన బాలసాని నిర్మల సకాలంలో రుణాలను పూర్తిగా చెల్లించడంతో పాటు తన చిరు వ్యాపారాన్ని విజయవంతంగా నిర్వహించడమే కేంద్ర ప్రభుత్వ ఆహ్వానానికి కారణమని బీజేపీ నాయకులు తెలిపారు. రుణాలను క్రమబద్ధంగా చెల్లించిన నిర్మలను ఇతర చిరు వ్యాపారులు ఆదర్శంగా తీసుకోవాలని వారు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రుణ పథకాలను చిరు వ్యాపారస్థులు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని, స్వయం ఉపాధితో స్థిరమైన జీవనం సాధించాలని నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు ఆకుల శశికుమార్, సీనియర్ నాయకులు మూకిరి రాజు, పోట్ల వెంకటి, లింగం నాయక్, గంధం శంకర్, ఐలవేని అనిల్ కుమార్, వెంకటేశ్వర్లు, ప్రవీణ్, మెప్మా సభ్యులు రమాదేవి, నర్మద, అరెల్లి స్వరూప, రజిత తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ కార్యాలయాల ముట్టడికి ఏఐసీసీ పిలుపు....

### గాంధీభవన్ వద్ద కట్టుదిట్టమైన భద్రత...

హైదరాబాద్ఆకాంక్ష డిసెంబర్ 18: జాతీయ ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరును తొలగిస్తూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఇటీవల తీసుకున్న నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా ఆందోళనలకు పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో బీజేపీ కార్యాలయాల ముట్టడికి ఏఐసీసీ పార్టీ శ్రేణులకు పిలుపునివ్వగా, తెలంగాణ వ్యాప్తంగా ధర్నాలు చేపట్టాలని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నిర్ణయం తీసుకున్నారు. నేషనల్ హెరాల్డ్ కేసు పరిణామాల నేపథ్యంలో ఈ నిరసనలు మరింత ఉద్ధృతంగా సాగనున్నట్లు కాంగ్రెస్ నేతలు స్పష్టం చేశారు. ఈ పరిణామాల దృష్ట్యా హైదరాబాద్ నగరంలోని గాంధీభవన్ వద్ద గురువారం ఉదయం నుంచే భారీగా పోలీసు బలగాలు మోహరించబడ్డాయి. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు కట్టు దిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. అదేవిధంగా నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయం వద్ద బ్యారికేడ్లు ఏర్పాటు చేసి, రాకపోకలను నియంత్రిస్తూ భద్రతను సమీక్షిస్తున్నారు. నగరంలోని కీలక ప్రాంతాల్లో పోలీసుల పహారా పెంచడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఇదిలా ఉండగా, నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలకు తాత్కాలిక ఊరట లభించింది. ఈ కేసులో వారితో పాటు మరో ఐదుగురిపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాఖలు చేసిన ఛార్జ్‌షీట్‌ను పరిగణనలోకి తీసుకునేందుకు ఢిల్లీ హైకోర్టు నిరాకరించడంతో కాంగ్రెస్ వర్గాల్లో హర్షం వ్యక్తమైంది. చివరికి సత్యమే గెలిచిందని కాంగ్రెస్ నేతలు వ్యాఖ్యానించారు. అయితే బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రాజకీయ ప్రతీకారంతో ఈడీని దుర్వినియోగం చేసి తమ నాయకులపై తప్పుడు కేసులు పెట్టిందని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. ఈ ఆరోపణలకు నిరసనగా దేశంలోని అన్ని బీజేపీ కార్యాలయాలను ముట్టడించాలని ఏఐసీసీ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చింది. రాష్ట్రంలో ఈ కార్యక్రమాన్ని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించనుండగా, గాంధీభవన్ నుంచి నాంపల్లి బీజేపీ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా కాంగ్రెస్, బీజేపీ కార్యాలయాల ఎదుట భారీగా పోలీసు బలగాలు మోహరించి, బ్యారికేడ్లను ఏర్పాటు చేశారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ పోలీసులు అప్రమత్తంగా వ్యవహరిస్తుండటంతో నగర రాజకీయ వాతావరణం ఉత్కంఠభరితంగా మారింది.

## పాఠశాలకు వెళ్లేందుకు నిల్చున్న చిన్నారులపై పిచ్చికుక్క దాడి...



బాపట్ల. (ఆకాంక్ష) డిసెంబర్:18 బాపట్ల జిల్లా రేపల్లె పట్టణంలోని 8వ వార్డులో గురువారం ఉదయం హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. పాఠశాలకు వెళ్లేందుకు రోడ్డుపై నిల్చున్న చిన్నారులపై అకస్మాత్తుగా పిచ్చికుక్క దాడి చేయడంతో ఆరుగురు చిన్నారులతో పాటు మరో ఇద్దరు స్థానికులు గాయపడినట్లు సమాచారం. ఈ ఘటనతో ఒక్కసారిగా పరిసర ప్రాంతం భయాందోళనకు గురైంది. స్థానికుల వివరాల ప్రకారం, ఉదయం వేళ పాఠశాల బస్సు కోసం చిన్నారులు రోడ్డుపై వేచి ఉండగా ఎక్కడి నుంచో వచ్చిన కుక్క ఒక్కసారిగా పిల్లలపై దాడి చేసింది. ఒక్కొక్కరిని వెంటాడుతూ కరవడంతో పిల్లలు కేకలు వేస్తూ పరుగులు తీశారు. ఘటనను గమనించిన స్థానికులు వెంటనే స్పందించి కుక్కను తరిమికొట్టడంతో మరింత ప్రాణనష్టం తప్పినట్లు తెలిపారు. దాడిలో గాయపడిన చిన్నారులను మరియు ఇతరులను తక్షణమే సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. పలువురికి చేతులు, కాళ్లపై తీవ్ర గాయాలైనట్లు వైద్యులు పేర్కొన్నారు. ప్రస్తుతం బాధితులందరి పరిస్థితి నిలకడగా ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనపై స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో వీధి కుక్కల సంఖ్య పెరిగిపోవడంతో చిన్నారులు, వృద్ధులు బయటకు రావాలంటేనే భయపడాల్సిన పరిస్థితి నెలకొందని వాపోతున్నారు. గతంలో కూడా ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నప్పటికీ సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. సమాచారం అందుకున్న మున్సిపల్ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. వీధి కుక్కల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపడతామని, బాధితులకు అవసరమైన వైద్య సహాయం అందేలా చూస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ ఘటనతో రేపల్లె పట్టణంలో తీవ్ర కలకలం నెలకొనగా, చిన్నారుల భద్రతపై తల్లిదండ్రుల్లో ఆందోళన పెరిగింది.

# సింగరేణికే అన్ని బొగ్గు బ్లాకులు కేటాయించాలి...

### సింగరేణిలో కార్మికులు మరో పోరాటానికి సిద్ధం కావాలి...



తెలంగాణ బొగ్గని కార్మిక సంఘం అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి...

గోదావరిఖని. ఆకాంక్ష డిసెంబర్ 18: మణుగూరు బొగ్గు బ్లాక్‌ను వేలం వేయడానికి కేంద్ర ప్రభుత్వం ముందుకు రావడం పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ తెలంగాణ బొగ్గని కార్మిక సంఘం నేతలు, కార్మిక సంఘాల నాయకులు తీవ్రంగా స్పందించారు. ఈ సందర్భంగా గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలంగాణ బొగ్గని కార్మిక సంఘం అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి మాట్లాడుతూ.. మణుగూరు బ్లాక్‌తో పాటు సింగరేణికి సంబంధించిన అన్ని బొగ్గు బ్లాకులను వేలం ప్రక్రియలోకి తీసుకువెళ్లడం సింగరేణి భవిష్యత్తుకు తీవ్ర ప్రమాదమని వారు హెచ్చరించారు. ఇప్పటికే ఈ వేలంలో పాల్గొనేందుకు ఏడు సంస్థలు ముందుకు వచ్చాయని, ఒకవేళ ఈ బ్లాకులు సింగరేణికి దక్కకపోతే మణుగూరులో సింగరేణి పరిస్థితి ఏ విధంగా ఉంటుందో ఆలోచించాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. సింగరేణి సంస్థకు అవసరమైన అన్ని రకాల ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యం కలిగిన మానవ వనరులు, అనుభవజ్ఞులైన కార్మికులు పూర్తిగా అందుబాటులో ఉన్నాయని, కాబట్టి అన్ని బొగ్గు బ్లాకులను సింగరేణికే కేటాయించాల్సిందేనని తెలంగాణ బొగ్గని కార్మిక సంఘం మొదటి నుంచే డిమాండ్ చేస్తోందని స్పష్టం చేశారు. వేలం లేకుండానే సింగరేణికి నేరుగా బ్లాకులు కేటాయించాలన్నది తమ స్పష్టమైన అభిప్రాయమని వెల్లడించారు. తాము సూచించిన కాలపరిమితిలోనే బొగ్గు ఉత్పత్తి చేసి దేశ అవసరాలకు అందిస్తామని కేంద్ర ప్రభుత్వానికి తెలియజేసినప్పటికీ, కేంద్రం ఈ విషయంలో పెడచెవిన పెట్టిందని వారు ఆరోపించారు. గతంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో సింగరేణికి అనుకూలంగా ఉండాల్సిన విధంగా వ్యవహరించకుండా, అనేక అనుమతులు ఇవ్వకుండా, తవ్వకాలను అడ్డుకున్న పరిస్థితులను కూడా వారు గుర్తు చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఈ వేలం ప్రక్రియకు అనుకూలంగా వ్యవహరిస్తున్న విధానం సింగరేణి కార్మికులను తీవ్రంగా నిరాశకు గురి చేస్తోందని తెలంగాణ బొగ్గని కార్మిక సంఘం పేర్కొంది. వేలంలో పాల్గొనాలని చెప్పడం ద్వారా ప్రైవేటు సంస్థలకు అనుకూలంగా వ్యవహరించడమే తప్ప, ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి ప్రయోజనాలను కాపాడే దిశగా చర్యలు కనిపించడం లేదని వారు విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఈ వైఖరిని ఖండిస్తూ, సింగరేణిలో ఉన్న అన్ని కలిసొచ్చే కార్మిక సంఘాలను ఏకం చేసి, బీఆర్ఎస్ పార్టీ నాయకత్వంలో ప్రత్యక్ష పోరాట కార్యక్రమాన్ని ప్రారంభించాల్సిన అవసరం ఉందని తెలంగాణ బొగ్గని కార్మిక సంఘం స్పష్టం చేసింది. ఈ పోరాటాన్ని విజయవంతం చేస్తూ, బొగ్గు బ్లాకుల వేలం లేకుండానే సింగరేణికే కేటాయించేలా ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చే దిశగా ముందుకు సాగాలని నిర్ణయించుకున్నట్లు ప్రకటించింది. ఈ ఉద్యమానికి సింగరేణి కార్మికులు, యూనియన్ల నాయకులు, ప్రజాసంఘాలు పూర్తిగా సహకరించాలని తెలంగాణ బొగ్గని కార్మిక సంఘం పిలుపునిచ్చింది. సింగరేణి సంస్థ, కార్మికుల భవిష్యత్తును కాపాడుకోవాలంటే ఇది కీలక సమయమని, అందరూ ఐక్యంగా పోరాటంలో పాల్గొనాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. ఈ మీడియా సమావేశంలో మాదాసు రామ్మూర్తి, నూనె కొమరయ్య, సురేందర్ రెడ్డి, పర్లపల్లి రవి, చెల్పూరి సతీష్, జావిద్ పాషా, పొగాకు రమేష్, జోసఫ్, పల్లె సురేందర్, రహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్లలో ఉద్రిక్త వాతావరణం....

### కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ నేతల నిరసనలు...



రాజన్న సిరిసిల్ల. ఆకాంక్ష డిసెంబర్ 18: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సిరిసిల్ల పట్టణంలో గురువారం రాజకీయ ఉద్రిక్తత చోటు చేసుకుంది. బిల్లింగ్ అంశం సహా పలు విషయాలపై కాంగ్రెస్, బీజేపీ పార్టీల మధ్య పరస్పర నిరసనలు కొనసాగడంతో పట్టణం ఒక్కసారిగా హోరెత్తింది. కాంగ్రెస్ అధినేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై ఈడీ నమోదు చేసిన కేసులను కోర్టు తప్పుపట్టిన నేపథ్యంలో బీజేపీ అరాచకాలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ధర్నాకు పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో సిరిసిల్లలోని బీజేపీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించేందుకు తరలివచ్చారు. అప్పటికే బీజేపీ కార్యాలయంలో బీజేపీ శ్రేణులు ఉండటంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఇరుపక్షాల కార్యకర్తలు పోటీగా నినాదాలు చేయడంతో ప్రాంతమంతా ఉద్రిక్తత నెలకొంది. సమావేశాన్ని దృష్టిలో పెట్టుకుని పోలీసులు ముందస్తుగా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. బీజేపీ కార్యాలయం వద్దకు కాంగ్రెస్ శ్రేణులు చేరుకోకుండా అడ్డుకునే




ప్రయత్నంలో భాగంగా పోలీసులు బీజేపీ కార్యాలయంలో ఉన్న కార్యకర్తలను బయటకు రాకుండా నియంత్రించారు. అదే సమయంలో బీజేపీ కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన టెంట్‌ను పోలీసులు తొలగించారు. దీంతో కాంగ్రెస్ కార్యకర్తలు బైపాస్ రోడ్డుపైనే బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారుతుందన్న సమాచారంతో జిల్లా ఎస్పీ స్వయంగా రంగంలోకి దిగారు. బీజేపీ కార్యాలయం వద్దకు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. శాంతిభద్రతలకు భంగం కలగకుండా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం కాంగ్రెస్ శ్రేణులను అక్కడి నుంచి పంపించేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు. పోలీసుల కఠిన చర్యల మధ్య కొంతసేపు నినాదాలు కొనసాగినప్పటికీ, చివరకు కాంగ్రెస్ శ్రేణులను అక్కడి నుంచి తరలించడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది. ఈ ఘటనతో సిరిసిల్ల పట్టణంలో కొంతకాలం పాటు ఉద్రిక్త వాతావరణం నెలకొనగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించారు.

## కారేపల్లి మండలంలో ఏసీబీ వల...

### లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఆర్ఐ...



ఖమ్మం. (ఆకాంక్ష) డిసెంబర్:18 ఖమ్మం జిల్లా కారేపల్లి మండలంలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు దాడులు నిర్వహించారు. ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ జారీకి లంచం డిమాండ్ చేసిన రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ (ఆర్ఐ) దౌలూరి శుభ కామేశ్వరి దేవిని ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వివరాల్లోకి వెళ్తే...కారేపల్లి మండలానికి చెందిన ఓ వ్యక్తి ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకోగా, ఇందుకు పది వేల రూపాయలు లంచంగా ఇవ్వాలని ఆర్ఐ డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది. బాధితుడి ఫిర్యాదు మేరకు ఏసీబీ డీఎస్పీ వై. రమేష్ ఆధ్వర్యంలో అధికారులు ట్రాప్ నిర్వహించారు. లంచం తీసుకుంటున్న సమయంలో కారేపల్లిలోని ఆమె నివాసం వద్దనే ఆర్ఐని ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. అనంతరం ఆర్ఐ నివాసంలో సైతం ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో కీలక పత్రాలు లేదా నగదు లభ్యమయ్యాయా అనే అంశంపై అధికారికంగా వివరాలు వెల్లడించాల్సి ఉంది. గతంలో కూడా ఆర్ఐ శుభ కామేశ్వరి దేవిపై లంచం తీసుకున్నట్టు ఆరోపణలు ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనతో కారేపల్లి మండలంలో కలకలం రేగింది. ప్రజలకు సేవ చేయాల్సిన అధికారులు అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఏసీబీ అధికారులు స్పష్టం చేశారు.

## వివాహేతర సంబంధం పేరుతో యువకుడి దారుణ హత్య



భువనగిరి. (ఆకాంక్ష) డిసెంబర్:18 తెలంగాణ రాష్ట్రం యాదాద్రి భువనగిరి జిల్లా బూర్జుబావి గ్రామంలో వివాహేతర సంబంధం నేపథ్యంలో చోటుచేసుకున్న హత్య ఘటన కలకలం రేపింది. గ్రామానికి చెందిన గడ్డం దావీద్ (30) అనే యువకుడిని యువతి కుటుంబసభ్యులు కర్రలతో కొట్టి హత్య చేసినట్లు సమాచారం. పోలీసులు మరియు స్థానికుల కథనం ప్రకారం, బూర్జుబావి గ్రామానికి చెందిన దావీద్‌కు అదే గ్రామానికి చెందిన తన అక్క వరుసయ్యే ఓ యువతితో కొంతకాలంగా వివాహేతర సంబంధం కొనసాగుతున్నట్లు తెలిసింది. ఈ విషయం ఇరు కుటుంబాల్లో ఉద్రిక్తతకు దారి తీసింది. ఇటీవల ఇద్దరూ కలిసి ఇంట్లోంచి పారిపోయి కొద్ది రోజుల అనంతరం తిరిగి గ్రామానికి వచ్చారు. అప్పటినుంచి గ్రామంలో వారి వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. ఈ క్రమంలో బుధవారం సర్పంచ్ ఎన్నికల సందర్భంగా దావీద్ ఓటు వేసి ఇంటివైపు వెళ్తుండగా, యువతి భర్తతో పాటు ఆమె సోదరుడు దావీద్‌ను అడ్డగించి కర్రలతో దాడి చేసినట్లు సమాచారం. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన దావీద్ అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలుస్తోంది. ఘటన జరిగిన సమయంలో గ్రామంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉండగా, బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు. ఈ హత్య ఘటనపై గ్రామంలో భయాందోళనలు నెలకొనగా, పరిస్థితి అదుపులో ఉండేందుకు పోలీసులు భద్రత కట్టుదిట్టం చేశారు.

## మత సామరస్యానికి జాగృతి ముందడుగు...

### ఇల్లందులో హజ్రత్ నాగుల్ మీరా దర్గాలో కవిత ప్రత్యేక ప్రార్థనలు






ఇల్లందు. (ఆకాంక్ష) డిసెంబర్:18 తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో కొనసాగుతున్న 'జాగృతి జనం బాట' కార్యక్రమంలో భాగంగా ఇల్లందు నియోజకవర్గంలో పర్యటన చేపట్టిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఇల్లందు మండలం సత్యనారాయణపురం గ్రామంలో మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిన హజ్రత్ నాగుల్ మీరా దర్గాను సందర్శించారు. ఈ సందర్భంగా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, శాంతి సౌభ్రాతృత్వాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. మతాలు, కులాలు, వర్గాల మధ్య ఐక్యతను పెంపొందించడమే జాగృతి జనం బాట లక్ష్యమని పేర్కొన్న కవిత, తెలంగాణ సమాజంలో సహనశీలత, పరస్పర గౌరవ భావన మరింత బలపడాలని అన్నారు. అన్ని మతాల వారు కలిసిమెలిసి జీవించడమే రాష్ట్ర అభివృద్ధికి పునాదని స్పష్టం చేశారు. దర్గాలో ప్రార్థనలు అనంతరం స్థానిక ప్రజలతో కవిత సన్నిహితంగా మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, దర్గాకు చెందిన నిర్వాహకులు పాల్గొన్నారు. జాగృతి జనం బాట కార్యక్రమం ద్వారా ప్రజలతో నేరుగా అనుసంధానం పెంచుతూ సామాజిక ఐక్యతకు బలమిచ్చే ప్రయత్నం కొనసాగుతుందని నాయకులు తెలిపారు.

## రాజకీయాల్లో న్యాయవాదులు ప్రజలకు అంకితభావంతో సేవలందించాలి..

### పదవులకు వన్నె తెచ్చే విధంగా వ్యవహరించాలి..

### వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం..



వేములవాడ (ఆకాంక్ష) డిసెంబర్:18 గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్, వార్డు సభ్యులుగా గెలుపొందిన న్యాయవాదులు ఆయా గ్రామ ప్రజలకు అంకిత భావంతో సేవలందిస్తూ, మంచి పేరు సంపాదించుకోవాలని వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం అన్నారు. వేములవాడ కోర్టు బార్ అసోసియేషన్ లో న్యాయవాదులుగా ప్రాక్టీస్ చేస్తూ దుంద్రపల్లి గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన జంగం అంజయ్యను, వివిధ గ్రామాల వార్డు సభ్యులుగా గెలుపొందిన మారుమొఖం అనిల్ కుమార్ (మల్లారం), ఖన్నం అనిల్ (అనంతపల్లి), తోట శేఖర్ (నాగయపల్లి)లను గురువారం బార్ అసోసియేషన్ హాల్లో అధ్యక్షులు సదానందం ఆధ్వర్యంలో న్యాయవాదులు శాలువాలతో సన్మానించి మెమెంటోలను అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గుడిసె సదానందం మాట్లాడుతూ ఎన్నికల్లో గెలుపొందిన న్యాయవాదులు ప్రజలకు సేవలందిస్తూ, రాజకీయ విలువలను పెంచాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ కోర్టు ఏజీపీ బొడ్డు ప్రశాంత్ కుమార్, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి, కటకం జనార్ధన్, పొత్తూరు అనిల్ కుమార్, విద్యాసాగర్ రావు, కోళ్ల శ్రీనివాస్, పర్లపల్లి అంజయ్య, పెంటరాజు, జక్కుల పద్మ తదితరులున్నారు

### శాంతి భద్రతలకు విఘాతం

# కలిగిస్తే కఠిన శిక్షలు తప్పవు...

### టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి



మహబూబాబాద ఆకాంక్ష డిసెంబర్ 18: సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేయడం, రాజకీయ ఉద్రిక్తతలను సృష్టించే చర్యలకు పాల్పడటం చట్ట విరుద్ధమని, ఇటువంటి చర్యలను పోలీసులు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోరని మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఎవరైనా శాంతి భద్రతలకు భంగం కలిగించే ప్రయత్నాలు చేస్తే, వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.బుధవారం రాత్రి సమయంలో గుర్తుతెలియని కొంత మంది వ్యక్తులు రాజకీయ ఉద్రిక్తతలను రెచ్చగొట్టే ఉద్దేశంతో మహబూబాబాద్ మాజీ డిసిసి అధ్యక్షులు జిన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి నివాస గేటుకు బీజేపీ పార్టీ జెండాలను కట్టిన ఘటన పోలీసుల దృష్టికి వచ్చింది. ఇదే విధంగా రాజకీయ వర్గాల మధ్య విభేదాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలను కూడా ప్రచారం చేసినట్లు సమాచారం. ఈ ఘటన వల్ల శాంతి భద్రతలకు విఘాతం కలిగే అవకాశం ఉన్నదని పోలీసులు అంచనా వేశారు.ఈ నేపథ్యంలో సంబంధిత ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఎలాంటి తప్పుడు ప్రచారాలను నమ్మకుండా అప్రమత్తంగా ఉండాలని, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు పూర్తి స్థాయిలో సహకరించాలని ఆయన కోరారు. శాంతియుత వాతావరణాన్ని భంగం కలిగించే ప్రయత్నాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని మరోసారి ఆయన హెచ్చరించారు.

### గణపురం ఆనకట్టకు నీరు వదలాలి

# లేదంటే క్రాప్ హాలిడే ప్రకటించాలి

యాసంగి పంటపై స్పష్టత ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వం...

బీఆర్ఎస్ అభివృద్ధే సర్పంచ్ విజయాలకు కారణం...

ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికలకు సిద్ధం కావాలి...కార్యకర్తలకు హరీష్ రావు పిలుపు



మెదక్, ఆకాంక్ష డిసెంబర్ 18: కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలనపై బీఆర్ఎస్ సీనియర్ నేత, ఎమ్మెల్యే హరీష్ రావు తీవ్ర విమర్శలు గుప్పించారు.గురువారం మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ తరఫున గెలుపొందిన నూతన సర్పంచులకు నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో రైతాంగం తీవ్ర ఆందోళనలో ఉందని, ముఖ్యంగా గణపురం ఆనకట్టకు నీటిని వదలక పోవడంతో యాసంగి నాటు వేయాలా వద్దా అనే సందిగ్ధంలో రైతులు ఉన్నారని అన్నారు. ఈ అంశంపై కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. గణపురం ఆనకట్టకు నీరు విడుదల చేయకపోతే పంటలు నష్టపోయే ప్రమాదం ఉందని పేర్కొన్న హరీష్ రావు, ఒకవేళ పంట వేయొద్దని ప్రభుత్వం నిర్ణయిస్తే 'క్రాప్ హాలిడే' ప్రకటించి ఎకరాకు రూ.30 వేల చొప్పున రైతులకు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. రైతుల జీవితాలతో చెలగాటం ఆడటం తగదని, వ్యవసాయంపై ఆధారపడిన గ్రామీణ ఆర్థిక వ్యవస్థను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరిస్తోందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, ప్రకటించిన ఆరు గ్యారంటీల్లో ఏ ఒక్కదానికీ స్పష్టమైన అమలు లేదని హరీష్ రావు విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలపై సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు గుర్తించినందువల్లే సగానికి పైగా సర్పంచ్ స్థానాలను బీఆర్ఎస్ కైవసం చేసుకుందని తెలిపారు. రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ విజయాన్ని సాధించేందుకు పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని హరీష్ రావు కార్యకర్తలకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. గ్రామాల్లో ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పోరాడాలని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నుంచి వచ్చిన నూతన సర్పంచులు, వార్డ్ సభ్యులు పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ సుభాష్ రెడ్డి సహా బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

### పద్మ దేవేందర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా

# కలిసిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు.



మెదక్.ఆకాంక్ష డిసెంబర్ 18: మెదక్ జిల్లా పాపన్నపేట మండలం నాగ్సన్‌పల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నేడు మెదక్‌లో మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనతో పార్టీ పరిస్థితులు, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను పార్టీకి ఎంతో కీలకమని పేర్కొన్నారు. గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్యకర్తలు క్రమశిక్షణతో, ఐక్యతతో ముందుకు సాగితే విజయం తప్పక తమదేనని ధీమా వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కార దిశగా పనిచేయాలని, పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు శేఖయ్య, మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి, మాధవరెడ్డి, గణపవరం శ్రీనివాస్ గౌడ్, సామేలు, మంజుల, ఏడుపాయల మాజీ డైరెక్టర్ కిషన్, మన్నె శ్రీనివాస్, మల్కయ్య, సురేందర్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### ఈ నెల 23న ఉచిత కంటి

# ఆపరేషన్ చికిత్స శిబిరం...



నాగర్ కర్నూల్.ఆకాంక్ష డిసెంబర్ 18: జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా అంధత్వ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 23వ తేదీ మంగళవారం ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు ఉచిత కంటి చికిత్స శిబిరాన్ని నిర్వహించనున్నట్లు నాగర్ కర్నూలు ఆప్తాలమిక్ అధికారి కొట్ర బాలాజీ తెలిపారు.నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ భవనంలో గదినెంబర్ 102లో ఈ కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. శిబిరంలో పాల్గొనే రోగులకు ప్రత్యేక కంటి పరీక్షలు, సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించనుండగా,అవసరమైన వారికి ముఖ్యంగా క్యాటరాక్ట్ పొర ఉన్న రోగులకు ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయనున్నట్లు తెలిపారు. ఈ ఆపరేషన్లు మహబూబ్‌నగర్ జిల్లా ఏనుగొండలోని లయన్ రామ్ రెడ్డి కంటి ఆసుపత్రిలో నిర్వహించబడతాయని పేర్కొన్నారు. శస్త్రచికిత్సకు ఎంపికైన రోగులను ప్రత్యేక అంబులెన్స్ ద్వారా ఏనుగొండకు తరలించనున్నట్లు తెలిపారు. శిబిరానికి వచ్చే రోగులు ముందుగానే బీపీ, షుగర్ పరీక్షలు చేయించుకుని వాటి రిపోర్టులను వెంట తీసుకురావాలని సూచించారు. అలాగే ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఓటర్ కార్డు లేదా ఏదైనా గుర్తింపు కార్డు జిరాక్స్ కాపీతో పాటు ఫోన్ నెంబర్ తీసుకురావాలని తెలిపారు.వివరాలకు సెల్ 9440876556, 7386940480 నంబర్లలో సంప్రదించాలని ఆయన కోరారు.

### కొమరవెల్లి మండలంలో 11 గ్రామాల

# సర్పంచ్ ఎన్నికల ఫలితాలు వెల్లడి...

కొమరవెల్లి.ఆకాంక్ష డిసెంబర్ 18: కొమరవెల్లి మండల పరిధిలో ఇటీవల నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 11 గ్రామాలకు గాను సర్పంచ్ అభ్యర్థులు విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు గెలుపొందడంతో మండల రాజకీయాల్లో ఆసక్తికర పరిస్థితి నెలకొంది.కొమరవెల్లి గొల్లపల్లిలో పద్మ స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందగా, లేని నగర్‌లో దాసరి పరుశరాములు బీఆర్ఎస్ పార్టీ తరఫున విజయం సాధించారు. తపస్‌పల్లిలో పుట్ట కనకరాజు బీఆర్ఎస్ నుంచి గెలిచారు. కిష్టంపేటలో పంజాల జ్యోతి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎన్నికయ్యారు. పోసాన్పల్లిలో జెర్రిపోతుల నరసయ్య కాంగ్రెస్ తరఫున విజయం సాధించగా, మర్రి ముస్తాలలో జంగని రవి కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచారు. అయినాపూర్‌లో ఎరుపుల కళ్యాణి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గెలుపొందారు. రసులాబాద్‌లో పచ్చిమట్ల అనూష బీఆర్ఎస్ తరఫున విజయం సాధించారు. రామ్‌సాగర్ అక్కెనపల్లిలో రాజ్యలక్ష్మి స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందగా, గురువన్నపేటలో బుడుగే జహంగీర్ గౌడ్ స్వతంత్రంగా విజయం సాధించారు. గౌరాయిపల్లిలో బొచ్చు రాజు స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికయ్యారు.మండలంలోని పలు గ్రామాల్లో కొత్త సర్పంచ్‌లు బాధ్యతలు చేపట్టేందుకు సిద్ధమవుతుండగా,గ్రామాభివృద్ధికి కలిసి పనిచేస్తామని పలువురు విజేతలు తెలిపారు. ఎన్నికల ఫలితాలతో గ్రామస్థుల్లో ఉత్సాహం నెలకొంది.

### భారత సైనిక అకాడమీలో చరిత్ర సృష్టించిన

# 23 ఏళ్ల మహిళా ఆఫీసర్ సాయి జాదవ్...

అకాడమీ చరిత్రలో ఓ మహిళ..

టెరిటోరియల్ ఆర్మీ ఆఫీసర్‌గా పాసవుట్ కావడం ఇదే మొదటిసారి...



డెహ్రాడూన్ ఆకాంక్ష డిసెంబర్ 18: భారత సైనిక అకాడమీలో 23 ఏళ్ల మహిళా ఆఫీసర్ సాయి జాదవ్ చరిత్ర సృష్టించింది. ఐఎంఏ నుంచి పాసౌట్ అయిన తొలి మహిళా టెరిటోరియల్ ఆఫీసర్‌గా ఆమె రికార్డు క్రియేట్ చేసింది. 157వ కోర్సుకు చెందిన పాసింగ్ ఔట్ పరేడ్‌ను గత వారం నిర్వహించారు. ఆ ఈవెంట్‌లో సాయీ జాదవ్‌కు లెఫ్టినెంట్ హోదాను కల్పిస్తూ కమీషన్ చేశారు. సాయీ జాదవ్‌ది మహారాష్ట్రలోని కోల్హాపూర్. అయితే 93 ఏళ్ల అకాడమీ చరిత్రలో ఓ మహిళ టెరిటోరియల్ ఆర్మీ ఆఫీసర్‌గా పాసవుట్ కావడం ఇదే మొదటిసారి. మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ ఈ సందర్భంగా ఆ ఆఫీసర్‌కు కంగ్రాట్స్ తెలిపారు. ఆమె సాధించిన ఘనత అందరికీ ఆదర్శప్రాయమైందని పేర్కొన్నారు. దేశంలోని అసంఖ్యాకంగా ఉన్న మహిళలకు ఆమె ప్రేరణగా నిలుస్తుందన్నారు. ఐఎంఏను 1932లో స్థాపించారు. ఆ అకాడమీకి 93 ఏళ్ల చరిత్ర ఉన్నది. ఎంతో మంది మేటి ఆర్మీ ఆఫీసర్లను ఆ అకాడమీ తయారు చేసింది. అయితే ఆ అకాడమీ నుంచి ఓ మహిళా ఆఫీసర్ టాప్‌లో నిలవడం ఇదే తొలిసారి డిసెంబర్ 13వ తేదీన జరిగిన సెర్మనీలో సాయీ జాదవ్‌ను కమిషన్ చేశారు.ఉత్తరాఖండ్‌లోని పిత్తోర్‌ఘర్ ఏరియాలో ఉన్న కుమాన్ రెజిమెంట్‌కు చెందిన 130 టెరిటోరియల్ ఆర్మీ బెటాలియన్‌లో తన కూతుర్ని కమిషన్ చేసినట్లు తండ్రి మేజర్ సందీప్ జాదవ్ తెలిపారు.అయితే తన కూతురు సాయీ జాదవ్.. దూరవిద్య ద్వారా ఎంబీఏ చదువుతున్నట్లు చెప్పారు. ఎంబీఏ చదువుతూనే తన కుమార్తె పోటీపరీక్షలకు, టెరిటోరియల్ ఆర్మీకి ప్రిపేరైనట్లు ఆయన తెలిపారు. డిసెంబర్ 2023లో ఆమె ఆ పరీక్ష రాసిందన్నారు. టెరిటోరియల్ ఆర్మీలో మహిళా ఆఫీసర్‌కు ఒకే ఖాళీ ఉందని, అయితే మెరిట్ జాబితాలో ఆమె టాప్ ర్యాంక్‌లో ఉన్నట్లు మేజర్ జాదవ్ చెప్పారు. ఆర్మీ బ్యాక్‌గ్రౌండ్ ఉన్న ఫ్యామిలీకి చెందిన తన కూతురు దేశ సేవలో పాల్గొనడం తమకు గర్వంగా ఉందని మేజర్ జాదవ్ చెప్పారు. సీఎం ఫడ్నవీస్ తన ట్వీట్‌లో మరాఠీ ముల్గీ సాయీ అని కీర్తించారు. 93 ఏళ్ల ఏఎంఏ చరిత్రలో సాయీ తొలి మహిళా ఆఫీసర్‌గా రికార్డు క్రియేట్ చేయడం గర్వంగా ఉందని రాశారు. కోల్హాపూర్‌లో పుట్టినా, ఆమె తన విద్యాభ్యాసాన్ని బెల్గామ్‌లో చేసింది. జాదవ్ కుటుంబం ఎన్నేళ్లుగానో సైనిక సేవలో పాల్గొన్నది. సాయీ జాదవ్ నాలుగో తరానికి చెందిన సైనిక సేవకురాలు అయ్యింది.

### బిఆర్ఎస్ పార్టీకి మళ్లీ

# పూర్వ వైభవం పొందుతుంది.

కేసిఆర్ మళ్లీ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారు...

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్...



యాదాద్రి ఆకాంక్ష డిసెంబర్ 18: మాజీ సిఎం కెసిఆర్ మళ్లీ అధికారంలోకి రావాలనే కోరిక ప్రజల్లో బాగా ఉందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. బిఆర్ఎస్ అధికారం కోల్పోయిన రెండేళ్లలోనే మళ్లీ ప్రజల ఆదరణ పొందుతుందని అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో కెటిఆర్ పర్యటన చేశారు. భువనగిరి బిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో అభినందన కార్యక్రమం జరిగింది. కొత్త సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులను కెటిఆర్ అభినందించారు. ఈ సందర్భంగా భువనగిరి లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. యాదాద్రి భువనగిరి జిల్లాలో 151 సర్పంచ్ స్థానాలను బిఆర్ఎస్ గెలుచుకోవడం విశేషమని ఆనందాన్ని వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీ మళ్లీ పూర్వ వైభవం పొందుతుందని, ఎంపిగా గెలవటం కంటే సర్పంచ్ గా గెలవటం కష్టం అని అంటారని.. అది నిజం అని పేర్కొన్నారు. గ్రామాల్లో బిఆర్ఎస్ నేతలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తోందని కెటిఆర్ మండిపడ్డారు.

### బిజెపి కార్యాలయం ముందు

# ధర్నాకు కాంగ్రెస్ నాయుకుల యత్నం....

### గాంధీభవన్ గేట్లు మూసేసిన పోలీసులు...



హైదరాబాద్ఆకాంక్ష డిసెంబర్ 18: నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ, అగ్రనేత రాహుల్ గాంధీను ఇడి కేసులతో వేధిస్తున్నారని కాంగ్రెస్ శ్రేణులు నిరసన చేపట్టారు. ఎఐసిసి పిలుపు మేరకు టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. గాంధీభవన్ నుంచి బిజెపి కార్యాలయం వరకు నిరసన ర్యాలీ జరిగింది. బిజెపి కార్యాలయం ముందు కాంగ్రెస్ నాయకులు ధర్నా తల పెట్టారు. వివిధ జిల్లాల నుంచి గాంధీభవన్ కు భారీగా కాంగ్రెస్ శ్రేణులు తరలివచ్చారు. గాంధీభవన్ వద్ద భారీగా పోలీసు బలగాలు మోహరించారు. నిరసన పాల్గొంటున్న వారిని పోలీసులు అదుపులోకి తీసుకుంటున్నారు. గాంధీభవన్ గేట్లు పోలీసులు మూసేయడంతో గాంధీభవన్ గేట్లు దాటేందుకు కాంగ్రెస్ శ్రేణులు యత్నించారు.

# మహిళలకు ఉచిత బస్సు స్కీమ్..

కేఎస్ఆర్టీసీకి 4000 కోట్లు బాకీ పడ్డ కర్నాటక రాష్ట్ర ప్రభుత్వం...



బెంగుళూరు.ఆకాంక్ష డిసెంబర్ 18 : కర్నాటకలో మహిళలకు ఉచిత బస్సు స్కీమ్ పై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.కేఎస్ఆర్టీసీకి అక్కడి రాష్ట్ర ప్రభుత్వం సుమారు 4000 కోట్లు బాకీ ఉన్నట్లు తెలుస్తోంది. శక్తీ స్కీమ్ కింద మహిళలకు కర్నాటక సర్కారు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నది. అయితే ఆ స్కీమ్ కింద రావాల్సిన 4 వేల కోట్లు ఇంకా బాకీ ఉన్నట్లు ఆర్టీసీ పేర్కొన్నది. కర్నాటక అసెంబ్లీలో దీనికి సంబంధించిన నివేదికను రావాణా శాఖ ప్రవేశపెట్టింది. మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని జూన్ 11, 2023లో ప్రారంభించారు. కర్నాటక రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(కేఎస్ఆర్టీసీ), బెంగుళూరు మెట్రోపాలిటన్ రవాణా సంస్థ(బీఎంటీసీ), వాయవ్య కర్నాటక రవాణా సంస్థ(ఎన్‌డబ్ల్యూకేఆర్టీసీ),కల్యాణ రోడ్డు రవాణా సంస్థ(కేకేఆర్టీసీ) ఇప్పటి వరకు సుమారు 650 కోట్ల మంది మహిళా ప్రయాణికులకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించింది.కర్నాటక ప్రభుత్వం గత మూడేళ్ల నుంచి సగటును వెయ్యి కోట్లకు పైగా రాష్ట్ర రవాణా శాఖకు బాకీ ఉన్నది. 2023-24 సంవత్సరానికి 1181 కోట్లు, 2024-25 సంవత్సరానికి 1171 కోట్లు, 2025-26 నవంబర్ వరకు 1656 కోట్లు కర్నాటక ప్రభుత్వం ఆర్టీసికి బాకీ ఉన్నది. అయితే మొత్తం కలిపి 4 వేల కోట్లు దాటింది. ఇక ఇప్పటి వరకు ఉచిత బస్సు స్కీమ్ కోసం 11,748 కోట్లను రిలీజ్ చేసినట్లు సర్కారు పేర్కొన్నది. పెండింగ్‌లో ఉన్న నిధుల వల్ల ఆర్టీసీ సంస్థ ఆర్థిక సమస్యలు తలెత్తుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ ఆర్టీసీ విభాగాన్ని కాంగ్రెస్ సర్కారు నాశనం చేస్తున్నట్లు బీజేపీ ఆరోపించింది. ప్రజా రవాణా వ్యవస్థను చిన్నాభిన్నం చేసిందని పేర్కొన్నది. కర్నాటక ఆర్టీసికి భారీగా నష్టాలు వస్తున్నాయని, అయితే ఉచిత బస్సు స్కీమ్‌తో ఆ నష్టం మరీ ఎక్కువగా ఉందని మండలి ప్రతిపక్ష నేత చాలువాడి నారాయణస్వామి తెలిపారు. నష్టాల్లో ఉన్న ఆర్టీసిని కాపాడకుండా, దాన్ని ఆర్థికంగా మరింత దెబ్బతీస్తున్నట్లు ఆయన ఆరోపించారు. కానీ కాంగ్రెస్ సర్కారు మాత్రం శక్తీ స్కీమ్ పట్ల ధీమాగా ఉన్నది. ప్రజా రవాణా వ్యవస్థను మహిళలు విస్తృతంగా వినియోగిస్తున్నట్లు ఆ పార్టీ పేర్కొన్నది. త్వరలోనే అన్ని బాకీలను చెల్లిస్తామని పార్టీ పేర్కొన్నది. మహిళలకు వ్యతిరేకంగా బీజేపీ ప్రవర్తిస్తున్నదని రవాణా శాఖ మంత్రి రామలింగం ఆరోపించారు.

### ఆ గ్రామ జనాభా 1,500..

# 3 నెలల్లో 27,000కుపైగా జననాలు!

అతిపెద్ద జనన ధృవీకరణ పత్రాల స్కామ్.. షాక్ అయిన అధికారులు



ముంబై ఆకాంక్ష డిసెంబర్ 18 : ఆ గ్రామ జనాభా కేవలం 1,500. అయితే మూడు నెలల్లో 27,000కు పైగా జననాలు అక్కడ నమోదయ్యాయి. ఈ విషయం తెలుసుకుని అధికారులు షాక్ అయ్యారు. అతిపెద్ద జనన ధృవీకరణ పత్రాల స్కామ్ జరిగినట్లు గుర్తించారు. దీనిపై దర్యాప్తు చేస్తున్నారు. మహారాష్ట్రలోని యావత్మల్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. అర్ని తహసీల్‌లోని షెందురుసాని గ్రామ పంచాయతీ జనాభా కేవలం 1,500. అయితే ఈ ఏడాది సెప్టెంబర్ నుంచి నవంబర్ మధ్య కేవలం మూడు నెలల్లోనే 27,397 జననాలు ఆ గ్రామంలో నమోదయ్యాయి.కాగా, ఈ విషయం తెలిసి జిల్లా ఆరోగ్య అధికారులు షాక్ అయ్యారు. ఆ గ్రామాన్ని సందర్శించారు. అసాధారణ రీతిలో నమోదైన జననాల ధృవీకరణ కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. దీంతో అతిపెద్ద జనన ధృవీకరణ పత్రాల స్కామ్ బయటపడింది. జనన, మరణ నమోదు వ్యవస్థ (సివిల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్)ను సైబర్ నేరగాళ్లు హ్యాక్ చేసినట్లు గుర్తించారు. గ్రామ పంచాయతీ సీఆర్ఎస్ లాగిన్ ఐడీ ముంబైకి మ్యాప్ అయ్యిందని తెలుసుకుని అధికారులు షాక్ అయ్యారు. మరో వైపు జిల్లా పరిషత్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కూడా పంచాయతీ శాఖ డిప్యూటీ సీఈవో ఆధ్వర్యంలో విచారణ కమిటీ ఏర్పాటు చేశారు. మూడు నెలల్లో నమోదైన 27,397 జననాలు, ఏడు మరణాలు గ్రామ పంచాయతీ పరిధికి వెలుపల ఉన్నట్లు ఆ కమిటీ నిర్ధారించింది. ఈ నేపథ్యంలో జిల్లా ఆరోగ్య అధికారి ఈ స్కామ్‌పై యావత్మల్ నగర పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో ఐటీ చట్టంతో పాటు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బీజేపీ సీనియర్ నేత కిరీట్ సోమయ్య బుధవారం ఆ గ్రామాన్ని సందర్శించారు. అక్కడ నమోదైన జననాల్లో 99 శాతం పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్‌కు చెందిన వ్యక్తులవేనని తెలిపారు. ఈ నేపథ్యంలో సీఎం దేవేంద్ర ఫడ్నవిస్‌తో మాట్లాడినట్లు చెప్పారు. ఈ జననాల నమోదులన్నీ రద్దు చేయాలని డిమాండ్ చేసినట్లు ఆయన వెల్లడించారు.

### నూతనంగా ఎన్నికైన సర్పంచులు

# కాంగ్రెస్ పార్టీలో చేరిక.



మంథని.ఆకాంక్ష డిసెంబర్ 18 : మంథని మండలం గుమ్మునూర్ సర్పంచ్ చెరుకుతోట సురేష్ గుంజపడుగు సర్పంచ్ దండేవేన సంధ్య బానేష్, స్వతంత్ర అభ్యర్థులుగా గెలవగా వారు మంథని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం హైదరాబాదులోని మంత్రి క్వార్టర్స్ లో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వీరితో పాటు యువ నాయకులు నూనె వెంకటేష్,దండేవేన సంపత్, కలవేన నికిల్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మంథని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, మంథని మండల అధ్యక్షుడు ఐలి ప్రసాద్ వారితోపాటు మంథని కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

### ప్రథమ వర్ధంతికి ఘన నివాళులు


# అర్పించిన తెలంగాణ ఉద్యమకారులు....



ఓదెల.ఆకాంక్ష డిసెంబర్ 18 : ఓదెల మండలం పరిపురం గ్రామానికి చెందిన సీనియర్ తెలంగాణ ఉద్యమకారుడు కాసరపు ఐలయ్య గౌడ్ తల్లి ప్రథమ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమం శ్రద్ధా భక్తులతో సాగింది. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు గుండేటి ఐలయ్య యాదవ్ హాజరై పుష్పాంజలులు అర్పించి ఘనంగా నివాళులు సమర్పించారు.తెలంగాణ సాధనలో త్యాగాలు చేసిన కుటుంబాల సేవలను స్మరించుకుంటూ, ఉద్యమ స్ఫూర్తిని తరతరాలకు అందించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో మల్లయ్య, సాగర్, రాహుల్, శ్రీనివాస్, శంకర్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు. కార్యక్రమం సానుభూతి, గౌరవ వాతావరణంలో ముగిసింది.

# ఈ పండ్లను తింటే మీకు అసలు క్యాన్సర్ రాదు..

## క్యాన్సర్ కణాలు నాశనం అవుతాయి..



హైదరాబాద్**ఆకాంక్ష డిసెంబర్ 18:** ప్రస్తుతం భారతీయులు ఎదుర్కొంటున్న ఆరోగ్య సవాళ్లల్లో క్యాన్సర్ కూడా ఒకటి. రోజురోజుకీ ఈ వ్యాధి బారిన పడే వారి సంఖ్య పెరుగుతుందనే చెప్పవచ్చు. జీవన విధానంలో మార్పులు, ధూమపానం, జంక్ ఫుడ్ ను ఎక్కువగా తీసుకోవడం, రేడియేషన్ కు ఎక్కువగా గురవ్వడం, రసాయనాలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడం, జన్యుపరమైన కారణాల వల్ల చాలా మంది ఈ వ్యాధి బారిన పడుతున్నారు. అలాగే ఈ వ్యాధికి సరైన మందు లేదనే విషయం మనందరికీ తెలిసిందే. కనుక వ్యాధి బారిన పడి బాధపడడానికి బదులుగా ముందుగానే తగిన జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరం. ముఖ్యంగా మన ఆహారంలో మార్పులు చేసుకోవడం మరింత అవసరమని వైద్య నిపుణులు చెబుతున్నారు.

### మామిడి, నేరేడు....

క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో కొన్ని రకాల పండ్లు మనకు ఎంతగానో దోహదపడతాయని వారు చెబుతున్నారు. వీటిని తీసుకోవడం వల్ల క్యాన్సర్ కణాల పెరుగుదల తగ్గడంతో పాటు క్యాన్సర్ బారిన పడే అవకాశాలు కూడా తక్కువగా ఉంటాయని వారు తెలియజేస్తున్నారు. క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించే పండ్ల గురించి వివరాలను అందిస్తున్నారు. మామిడి పండ్లల్లో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల అసాధారణ కణాల పెరుగుదల వేగం తగ్గుతుంది. అలాగే నేరేడు పండ్లు కూడా క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో మనకు సహాయపడతాయి. వీటిలో యాంటీ ప్రొలిఫెరేటివ్ లక్షణాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి హానికారక కణాల వ్యాప్తిని తగ్గించడంలో దోహదపడతాయి.

### ఉసిరి, మారేడు....

ఉసిరికాయలను తీసుకోవడం వల్ల కూడా మనం క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చు. ఉసిరిలో ప్రీక్లినికల్ నమూనాలు ఉంటాయని వీటి సారం క్యాన్సర్ పై ఆశాజనక ప్రభావాలను చూపించదని నిపుణులు చెబుతున్నారు. అలాగే కోకుమ్ అనే పండ్లను తీసుకోవడం వల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది. ఈ పండ్లల్లో ఫైటోకెమికల్స్ ఎక్కువగా ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. అదేవిధంగా మారేడు పండ్లు కూడా క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో ఎంతో దోహదపడతాయని చెబుతున్నారు. ఇవి క్యాన్సర్ నిరోధక సామర్థ్యాన్ని కలిగి ఉంటాయని వీటిలో ఉండే బయోయాక్టివ్ సమ్మేళనాలు కణాలను రక్షించడంలో సహాయపడతాయని తెలియజేస్తున్నారు.

### పనస, వాక్కాయలు..


అలాగే ఆహారంలో భాగంగా పనస పండ్లను తీసుకోవడం వల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది. ఇవి కణాల ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించి క్యాన్సర్ ను నిరోధించడంలో ఎంతో దోహదపడతాయి. క్యాన్సర్ ను ఎదుర్కోవడంలో వాక్కాయ పండ్లు కూడా మనకు ఎంతో ఉపయోగపడతాయి. వీటిలో ఉండే రక్షణ సమ్మేళనాలు క్యాన్సర్ మార్పులను నివారించడంలో తోడ్పడతాయి. ఇక మంకీ జాక్ ఫ్రూట్ పండ్లు కూడా క్యాన్సర్ అభివృద్ధిని తగ్గిస్తాయి. ఈ పండ్లు మనలో చాలా మందికి తెలియవు. వీటిలో ఉండే ఫైటోకెమికల్స్ క్యాన్సర్ వ్యాప్తిని తగ్గించడంలో దోహదపడతాయి. ఈ విధంగా ఈ పండ్లను ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల క్యాన్సర్ వ్యాప్తి తగ్గడంతో పాటు క్యాన్సర్ బారిన పడే అవకాశాలు కూడా తగ్గుతాయి.

# నేషనల్ హెరాల్డ్ కేసులో బీజేపీ అరాచకాలు...

### గాంధీ కుటుంబంపై తప్పుడు కేసులు బనాయిస్తున్నారు...

### ఉపాధి హామీ పథకం నిర్వీర్యానికి నిరసనగా అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ ఆందోళన...





నాగర్ కర్నూల్.**ఆకాంక్ష డిసెంబర్ 18:** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన ఈ నిరసన కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ ధర్నాకు అచ్చంపేట శాసన సభ్యులు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ చిక్కుడు వంశీక ృష? నేత ృత్వం వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ ఉపాధ్యక్షులు కూడా పాల్గొని కేంద్ర ప్రభుత్వ విధానాలపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. జాతీయ

# పాలెం వెంకన్న ఆలయంలో

# శాస్త్రోక్తంగా ధనుర్మాస ప్రత్యేక పూజలు...





నాగర్ కర్నూల్.**ఆకాంక్ష డిసెంబర్ 18:** నాగర్‌కర్నూల్ జిల్లా బిజినపల్లి మండల పరిధిలోని పాలెం గ్రామంలో వెలసిన శ్రీ అల్మేరల్ మంగ సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ధనుర్మాసాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ధనుర్మాసం సందర్భంగా గోదాదేవి అమ్మవారికి ప్రతిరోజూ శాస్త్రోక్త విధానంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు కురవి రామానుజాచార్యులు తెలిపారు. తెల్లవారు జామున 5 గంటల నుంచే తిరుప్పావై సేవా కాలం, పాశుర పఠనం, మహా మంగళారతి, ప్రత్యేక నైవేద్యాల సమర్పణ వంటి కార్యక్రమాలు నిత్యం జరుగుతున్నాయని చెప్పారు. ఈ పూజలు నెల రోజుల పాటు నిరంతరంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ధనుర్మాస పూజల్లో పాల్గొనదలచిన భక్తులు 501 రూపాయల రుసుము చెల్లించి తమ గోత్ర నామాలను నమోదు చేసుకోవాలని సూచించారు. నమోదు చేసుకున్న భక్తుల పేర్లతో ప్రతిరోజూ ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయానికి విచ్చేసే భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు వేద ఆశీర్వచనాలు అందజేయనున్నట్లు తెలిపారు. ధనుర్మాసం భక్తులకు స్వామి, అమ్మవారి క ృపా కటాక్షాలు పొందడానికి సువరా?వకాశమని పేర్కొంటూ, ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమాల్లో ఆలయ అర్చకులు జయంతి కుమార్,శుక్ల,అరవిందు పాల్గొనగా, ఆలయ సిబ్బంది శివకుమార్, బాబయ్య సేవలందిస్తున్నారు. పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు, మహిళలు, చిన్నారులు హాజరై ధనుర్మాస పూజల్లో పాల్గొని భక్తిభావంతో స్వామి దర్శనం చేసుకుంటున్నారు.

# మున్సిపల్ కార్పొరేషన్ అనుమతులు లేని అదనపు ఫ్లోర్ ల నిర్మాణాలు...

### సెల్లార్ లు, పార్కింగ్ స్థలాల్లో

### అక్రమ నిర్మాణాల వలన ఇబ్బందులు....

### వినియోగదారులు సదస్సులో ఆవేదన....




హైదరాబాద్.**ఆకాంక్ష డిసెంబర్ 18:** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అనుమతులు లేని అదనపు ఫ్లోర్ ల నిర్మాణాలు, సెల్లార్ లు, పార్కింగ్ స్థలాల్లో అక్రమ నిర్మాణాల వలన అపార్ట్మెంట్ ల లోని అనేక రకాలుగా ఇబ్బందులకు గురి అవుతున్నారని, కార్పొరేషన్ అధికారుల నిర్లక్ష్య వైఖరి పై లింగం పెల్లి అపార్ట్మెంట్స్ అసోసియేషన్ ఆందోళన వ్యక్తం చేసింది. లింగం పెల్లి రెసిడెన్షియల్ అపార్ట్మెంట్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు యన్. విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన వినియోగ దారుల చైతన్య సదస్సులో వినియోగ దారుల మండలి రాష్ట్ర అధ్యక్షుడు సాంబరాజు చక్రపాణి, కంస్యూమర్స్ కాన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా తెలంగాణా రాష్ట్ర అధ్యక్షుడు మామిడి భీం రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరైనారు. లింగంపెల్లి లోని పలు అపార్ట్మెంట్ లతో పాటు, బి.యస్.హాబిటెంట్ అపార్ట్మెంట్ లో అనుమతి లేని ఆరవ ఫ్లోర్ వల్ల వాటర్ ట్యాంక్ కు బీటలు ఏర్పడి కూలిపోయే పరిస్థితి, లిఫ్ట్ సరిగా పనిచేయక పోవడం,అక్రమ నిర్మాణాల వల్ల ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ సంవత్సరాల కొలది పెండింగ్లో ఉంచడం, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ లేని క్రమంలో త్రాగునీటి చార్జీలు ఎక్కువగా చెల్లించడం జరుగుతున్నదని అపార్ట్మెంట్ వినియోగదారులు నేటి సమావేశంలో ఆందోళన వ్యక్తం చేశారు. అపార్ట్మెంట్ లో అనుమతి లేని నిర్మాణం పై గత రెండు సంవత్సరాల క్రితం తేది 21-10-2023 నుండి ఇప్పటి వరకు శేర్ లింగంపల్లి మున్సిపల్ కార్పొరేషన్ అధికారులకు ఫిర్యాదులు చేస్తున్నా కూడా అక్రమ నిర్మాణాలను తొలగించడం లేదని, వినియోగ దారులు సదస్సు లో ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వినియోగదారుల నుండి ఫిర్యాదులను సేకరించిన మండలి రాష్ట్ర అధ్యక్షుడు సాంబరాజు చక్రపాణి మాట్లాడుతూ, అపార్ట్మెంట్ ల చట్టం 1987, భవన నిర్మాణ నిబంధనలు 2012 ల ప్రకారం అనుమతులు పొందిన విధంగా నిర్మాణాలు జరగాలని, లేనట్లయితే అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు లు అందిన (15) రోజుల్లో అక్రమ నిర్మాణాలను కార్పొరేషన్ అధికారులు కూల్చి వేయాల్సి ఉంటుందని తెలిపారు. అయితే రెండు సంవత్సరాలుగా వినియోగ దారుల సమస్యలను పట్టించుకోని కార్పొరేషన్ అధికారులపై లోకాయుక్తలో ఫిర్యాదు చేస్తున్నట్లు సాంబరాజు చక్రపాణి తెలిపారు. అపార్ట్మెంట్ ల చట్టం ప్రకారం ప్రతీ అపార్ట్మెంట్ లో "అపార్ట్మెంట్ ఫ్లాట్ ఓనర్స్ అసోసియేషన్" తప్పనిసరి గా ఏర్పడాలని సి.సి.ఐ.రాష్ట్ర అధ్యక్షుడు మామిడి భీం రెడ్డి తెలిపారు. అపార్ట్మెంట్ అసోసియేషన్ ఏర్పాటు జరిగితేనే బిల్డర్ నుండి హక్కుల బదలాయింపు ఆస్కారం ఏర్పడుతుందని అన్నారు. లింగం పెల్లి లో అపార్ట్మెంట్ అక్రమ నిర్మాణాలు విపరీతంగా పెరిగి పోవడంపై న్యాయపరమైన చర్యలకు వినియోగ దారుల రక్షణ చట్టాల ప్రకారం చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. అనంతరం అపార్ట్మెంట్ చట్టాలకు సంబంధించిన అవగాహన పోస్టర్ ను విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో వివిధ ఫ్లాట్ ఓనర్స్ కార్యవర్గ సభ్యులు యస్. రాము, బి. నవీన్ కూమర్, యం.ఉదయ్ కుమార్, డి.క్రిష? మోహన్, యన్. సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు. వినియోగదారుల మండలి రాష్ట్ర కమిటీ సభ్యులు న్యాయ వాది సాజీదా ఖాన్, ఫరా సుల్తానాలు సదస్సులో పాల్గొన్నారు.

# బంజారా లంబాడి జీవనాన్ని కళ్లకు కట్టిన కెమెరా కళ...

### ఉప్పు ముత్యంకు జాతీయ

### స్థాయి తృతీయ బహుమతి...

### అంతరించిపోతున్న లంబాడి

### సంస్కృతికి ఫోటోగ్రఫీ రూపంలో భద్రత..

### బంజారా లంబాడి జీవితం..జాతీయ

### వేదికపై మెరిసిన కొలనూర్ యువ ఫోటోగ్రాఫర్



ఓదెల.**ఆకాంక్ష డిసెంబర్ 18:** బంజారా లంబాడి గిరిజనుల జీవన చిత్రీకరణలో తనదైన ప్రత్యేకతను చాటుతూ, పెద్దపల్లి జిల్లా



ఓదెల మండలం కొలనూర్ గ్రామానికి చెందిన యువ ఫోటో గ్రాఫర్ ఉప్పు ముత్యం మరోసారి జాతీయ స్థాయిలో గుర్తింపు సాధించారు. ప్రఖ్యాత ఫోటో గ్రాఫర్ హుస్సేన్ ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 8వ జాతీయ స్థాయి ఫోటోగ్రఫీ వర్క్‌షాప్‌లో పాల్గొని తృతీయ బహుమతిని సొంతం చేసుకున్నారు.ఈ నెల 15 నుంచి 17 వరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండలం వెల్నాడు రాళ్లబండ గ్రామంలో బంజారా లంబాడి గ్రామీణ జీవన శైలిపై ప్రత్యేకంగా నిర్వహించిన ఈ వర్క్‌షాప్ దేశవ్యాప్తంగా విశేష స్పందన పొందింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి సుమారు 50 మంది ఫోటోగ్రాఫర్లు ఈ కార్యక్రమంలో పాల్గొని లంబాడి గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు, జీవన విధానాన్ని తమ కెమెరా కళ్లతో ఆవిష్కరించారు.గ్రామీణ బంజారా లంబాడి జీవన విధానాన్ని భవిష్యత్ తరాలకు కళ గా నిలుస్తుందని స్థానికులు అభినందనలు తెలియజేస్తున్నారు. బంజారా లంబాడి సంస్కృతిని ప్రపంచానికి పరిచయం చేసే దిశగా ఆయన ఫోటోగ్రఫీ ప్రయాణం మరింత ముందుకు సాగాలని కోరుకుంటున్నారు.

# రామగిరిలో కాంగ్రెస్ విజయోత్సవం...

### నూతన ప్రజాప్రతినిధులకు ఘన సన్మానం...





రామగిరి**ఆకాంక్ష డిసెంబర్ 18:** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలో కాంగ్రెస్ పార్టీ బలాన్ని మరోసారి నిరూపిస్తూ ఇటీవల నిర్వహించిన మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన నూతన ప్రజాప్రతినిధులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని సెంటేనరి కాలనీ టౌన్‌లో ఉన్న ఐఎన్‌టీయూసీ పాద భవనంలో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ హాజరై, నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులకు శాలువాలు కప్పి ఆత్మీయంగా సత్కరించారు. కార్యక్రమానికి రామగిరి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రొడ్డ బాపన్న, సెంటేనరి కాలనీ టౌన్ అధ్యక్షులు కాటం సత్యం అధ్యక్షత వహించారు. మంత్రి శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో పోటీ చేసి గెలు పొందిన ప్రజాప్రతినిధుల విజయాన్ని ఈ సందర్భంగా నాయకులు కొనియాడారు. మండలంలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో 10 గ్రామపంచాయతీలను కైవసం చేసుకున్నట్లు నాయకులు తెలిపారు. నవాబ్‌పేట గ్రామంలో సర్పంచ్‌గా కావేటి మల్లేశ్వరి, ఉపసర్పంచ్‌గా రొడ్డ మౌనిక కుమార్, లద్నాపూర్ గ్రామంలో సర్పంచ్‌గా వనం రామచంద్ర రావు, ఉపసర్పంచ్‌గా అద్దూరి శ్రీకాంత్, రాజాపూర్ గ్రామంలో సర్పంచ్‌గా పుల్లెల భాగ్యలక్ష్మి కొమురయ్య, ఉపసర్పంచ్‌గా కలవేన శ్రీకాంత్, ఆదివారం పేటలో సర్పంచ్‌గా సంజీవ్, ఉపసర్పంచ్‌గా మేకల సునీత, సుందిల్ల గ్రామంలో సర్పంచ్‌గా ముస్కుల నరేందర్ రెడ్డి, ఉపసర్పంచ్‌గా సదానందం, లొంకా కేసారం గ్రామంలో సర్పంచ్‌గా వీరగోని రమాదేవి, ఉపసర్పంచ్‌గా శ్రీనివాస్,బేగంపేట గ్రామంలో ఉప సర్పంచ్‌గా సందెల రేణుక కుమార్, నాగేపెల్లి గ్రామంలో ఉపసర్పంచ్‌గా ఏ. సతీష్, చందనాపూర్ గ్రామంలో ఉపసర్పంచ్‌గా చిగురు రజిత ఎన్నికయ్యారని పేర్కొన్నారు. పన్నూర్ చిందం గ్రామంలో ఉపసర్పంచ్‌గా మహేష్ ఎన్నికైనట్లు తెలిపారు. పలు గ్రామాల వార్డు సభ్యులు కూడా ఈ కార్యక్రమంలో సన్మానం పొందారు.ఈ సందర్భంగా మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ మాట్లాడుతూ, రామగిరి మండలంలోని మొత్తం 16 గ్రామపంచాయతీలకు గాను 15 గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరిగాయని, ఒక గ్రామ పంచాయతీ కోర్టు స్టే కారణంగా వాయిదా పడిందన్నారు.ఎన్నికలు జరిగిన 15 గ్రామ పంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో 10 గ్రామ పంచాయతీలను కైవసం చేసుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ విజయానికి క ృషి చేసిన ప్రతి కార్యకర్తకు, నాయకులకు పేరు పేరునా హ ృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.మిగిలిన ఐదు గ్రామపంచాయతీలలో నాలుగు ఇతర పార్టీలకు, ఒకటి స్వతంత్ర అభ్యర్థికి దక్కినట్లు తెలిపారు. ఈ ఫలితాలపై సమగ్ర సమీక్ష అవసరమని, ఆయా గ్రామాల్లో ఉన్న లోటుపాట్లను గుర్తించి రాబోయే ఎంపిటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు ముందే సరిదిద్దుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, నాయకులు, కార్యకర్తలు, వివిధ విభాగాల నాయకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# డిసెంబర్ 20 నుంచి యూరియా బుకింగ్ యాప్' అమలు...

### రైతులకు సకాలంలో యూరియా అందించడమే లక్ష్యం...

### జిల్లా వ్యవసాయ అధికారి ఎన్. యశ్వంత్ రావు...



నాగర్‌కర్నూల్**ఆకాంక్ష డిసెంబర్ 18:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టబోతున్న 'యూరియా బుకింగ్ యాప్' ను ఈ నెల 20వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయనున్నట్లు జిల్లా వ్యవసాయ కార్యాలయం తెలిపింది. ఈ నేపథ్యంలో నేడు రాష్ట్రంలోని లు,, , ఎరువుల డీలర్లకు రాష్ట్ర వ్యవసాయ సంచాలకులు శ్రీ గోపి రైతు వేదికల ద్వారా వీడియో కానారేన్స్‌ల రూపంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రైతులు యూరియా కోసం ఎరువుల దుకాణాల వద్ద గంటల తరబడి వేచి చూడకుండా, సాగు చేసిన పంటలకు అవసరమైన మేరకు సకాలంలో యూరియా అందించాలనే లక్ష్యంతో ఈ యాప్‌ను రూపొందించినట్లు అధికారులు తెలిపారు.ఈ యాసంగి సీజన్‌కు సంబంధించి నాగర్‌కర్నూల్ జిల్లాకు 56,607 టన్నుల యూరియా అవసరమని జిల్లా వ్యవసాయ శాఖ రాష్ట్ర కార్యాలయానికి నివేదిక సమర్పించింది. యాప్ ద్వారా రైతులు ఎక్కడి నుండైనా తమకు అనుకూలమైన డీలర్ వద్ద యూరియా బుక్ చేసుకునే సౌకర్యం కల్పించారు.యాప్‌లో రైతు ముందుగా తాను సాగు చేసిన పంటల వివరాలను నమోదు చేస్తే, ఆయా పంటలకు అనుగుణంగా అవసరమైన యూరియా కోటా యాప్‌లో కనిపిస్తుంది. ఈ కోటాను రైతు ఒక్కోసారి 5 బస్తాల చొప్పున బుక్ చేసుకునే అవకాశం ఉంటుంది. ఒకసారి యూరియా కొనుగోలు చేసిన తర్వాత, మళ్లీ 15 రోజుల విరామంతోనే తదుపరి రెండు దఫాల్లో యూరియా కొనుగోలు చేయగలుగుతాడు.యూరియా బుకింగ్ పూర్తయ్యాక రైతుకు బుకింగ్ ఐడి నంబర్ జారీ అవుతుంది. ఆ ఐడి నంబర్‌తో పాటు పట్టా పాసుపుస్తకం, ఆధార్ కార్డు తీసుకెళ్లి, బుక్ చేసుకున్న మరుసటి రోజులోపు డీలర్ వద్ద యూరియా కొనుగోలు చేయాలి. ఒకవేళ నిరీ?త సమయంలో కొనుగోలు చేయకపోతే ఆ బుకింగ్ స్వయంచాలకంగా రద్దు అవుతుంది. అనంతరం 24 గంటల తర్వాత మళ్లీ యూరియా బుక్ చేసుకునే అవకాశం ఉంటుంది.డిసెంబర్ 20 నుంచి యాప్ అమల్లోకి వస్తున్న నేపథ్యంలో, రైతులు తమ సంబంధిత , ఎరువుల డీలర్లు, గ్రామాల్లోని చదువుకున్న యువకుల సహాయంతో యూరియా బుకింగ్ చేసుకోవచ్చని జిల్లా వ్యవసాయ శాఖ సూచించింది. అధికంగా యూరియా విక్రయాలు జరిపే డీలర్లు, సహకార సంఘాలు రైతులకు పూర్తి అవగాహన వచ్చే వరకు ప్రత్యేక ఆపరేటర్లను నియమించుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.అలాగే రైతులకు యాప్‌పై విస్తృత అవగాహన కల్పించి, బుకింగ్ ప్రక్రియలో సహకరించాల్సిందిగా సూచించారు. యాప్‌కు సంబంధించిన సందేహాలను రైతులు, డీలర్లు తమ పరిధిలోని లను సంప్రదించి నివ ృత్తి చేసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ విజ్ఞప్తి చేసింది.

## ఐపీఎల్‌లోకి రీఎంట్రీ.. సర్ఫరాజ్ ఖాన్ ఎమోషనల్ పోస్ట్



నిన్న(మంగళవారం) ఐపీఎల్ మినీ వేలం జరిగింది. ఈ వేలంలో చెన్నై సూపర్ కింగ్స్ జట్టులో భారత బ్యాటర్ సర్ఫరాజ్ ఖాన్ చేరారు. దేశవాళీ క్రికెట్‌లో సర్ఫరాజ్ అద్భుతమైన ఫామ్‌లో ఉన్న నేపథ్యంలో, ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన చెన్నై జట్టు అతడిని రూ. 75 లక్షల కనీస ధరకు సొంతం చేసుకుంది. ఈ నేపథ్యంలో సర్ఫరాజ్ ఇన్ స్టాలో ఓ ఎమోషనల్ పెస్ట్ షేర్ చేశాడు. అబుదాబీ వేదికగా నిన్న(మంగళవారం) ఐపీఎల 2026) మినీ వేలం జరిగింది. ఈ వేలంలో చెన్నై సూపర్ కింగ్స్ జట్టులో భారత బ్యాటర్ సర్ఫరాజ్ ఖాన్ చేరారు. దేశవాళీ క్రికెట్‌లో సర్ఫరాజ్ అద్భుతమైన ఫామ్‌లో ఉన్న నేపథ్యంలో, ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన చెన్నై జట్టు అతడిని రూ. 75 లక్షల కనీస ధరకు సొంతం చేసుకుంది. మంగళవారం వేలానికి కొన్ని గంటల ముందు సర్ఫరాజ్ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ మ్యాచ్‌లో కేవలం 22 బంతుల్లోనే 73 పరుగులు చేశాడు. ఇక వేలంలో తొలి రౌండ్‌లో అమ్ముడుపోకపోయినప్పటికీ, చివరికి సీఎస్కే అతడిని కొనుగోలు చేసింది. ఆ జట్టు వేలంలో ఆరో ఆటగాడిగా సర్ఫరాజ్‌ను తీసుకుంది. దాదాపు రెండేళ్ల తర్వాత తిరిగి ఐపీఎల్‌లోకి ఎంట్రీ ఇవ్వనుండటంతో సర్ఫరాజ సోషల్ మీడియా వేదికగా ఎమోషనల్ పోస్ట్ చేశారు.'నాకు కొత్త జీవితాన్ని ఇచ్చినందుకు సీఎస్కేకు చాలా చాలా ధన్యవాదాలు' అని సర్ఫరాజ్ తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో ఒక వీడియోకు క్యాప్షన్ ఇచ్చాడు. ఐపీఎల్ 2026 వేలంలో చెన్నై సూపర్ కింగ్స్‌కు రూ. 75 లక్షలకు అమ్ముడుపోయిన తర్వాత సర్ఫరాజ్ ఖాన్ పెట్టిన ఈ భావోద్వేగభరితమైన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీ నెట్టింట వైరల్ గా మారింది. సర్ఫరాజ్ ఖాన్ చివరిసారిగా 2023లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ తరఫున ఐపీఎల్‌లో ఆడాడు. ఇప్పటి వరకు ఈ ఏడాది సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఎల్‌లో ఆరు ఇన్నింగ్స్‌లలో 64.00 సగటుతో మరియు 182.85 స్ట్రైక్-రేట్‌తో 256 పరుగులు సాధించాడు.

## స్టార్ బౌలర్ ఎంట్రీ.. నాలుగో టీ20 భారత తుది జట్టు ఇదే!




సౌతాఫ్రికాతో నాలుగో టీ20లో తలపడేందుకు టీమిండియా సిద్ధమైంది. ఈ మ్యాచ్‌లో గెలిచి సిరీస్‌ను 3-1 తేడాతో సొంతం చేసుకోవాలని భారత్ పట్టుదలతో ఉంది. అయితే ఈ మ్యాచ్‌కు టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా అందుబాటులో రానున్నాడని సమాచారం. ఇంటర్నెట్ డెస్క్: ఐదు టీ20 మ్యాచుల సిరీస్ లో భాగంగా ఇవాళ(బుధవారం) భారత్, దక్షిణాఫ్రికా మధ్య నాలుగో టీ2020) జరగనుంది. లక్నోని భారతరత్న శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి ఏకనా క్రికెట్ స్టేడియంలో మరికొన్ని గంటల్లో మ్యాచ్ ప్రారంభం కానుంది. ఇప్పటికే రెండు మ్యాచులు గెలిచిన భారత్.. ఈ మ్యాచ్‌లో కూడా గెలిచి సిరీస్‌ను 3-1 తేడాతో సొంతం చేసుకోవాలని పట్టుదలతో ఉంది. అయితే ఈ మ్యాచ్‌కు టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా అందుబాటులో ఉంటాడా లేదా అనేదానిపై ఇంకా స్పష్టత రాలేదు. అలానే సంజూ శాంసన్ కు మళ్లీ నిరాశే ఎదురయ్యేలా కనిపిస్తుంది. మూడో టీ20కు ముందు జస్ప్రీత్ బుమ్రా స్నేహితుడు ఒకరు ఆస్పత్రి పాలయ్యాడు. దీంతో వెంటనే బుమ్రా ముంబైకి వెళ్లాడు. దీంతో మూడో టీ20కి అతడు దూరమయ్యాడు. అతడి స్థానంలో హర్షిత్ రాణా బరిలో దిగాడు. ఇక ఇవాళ జరిగే నాలుగో టీ20కు బుమ్రా అందుబాటులో ఉండవచ్చని శివం దూబే ప్రెస్ కాన్ఫరెన్స్‌లో వెల్లడించాడు. అయితే టీమ్ మెనెజ్‌మెంట్ నుంచి మాత్రం ఇంకా అధికారిక ప్రకటన రాలేదు. బుమ్రా వస్తే హర్షిత్ కు తుది జట్టులో స్థానం లభించదు. ఒకవేళ బుమ్రా ఆడకపోతే హర్షిత్‌ను ప్లేయింగ్ ఎలెవన్‌లో కొనసాగించనున్నారు. మూడో వన్డేలో బుమ్రా స్థానంలో వచ్చిన హర్షిత్(%ఝుతీంస్త్రఙ ఝుఋ%) చక్కగా రాణించాడు. క్వింటన్ డి కాక్, డెవాల్డ్ బ్రెవిస్ వంటి కీలక వికెట్లు తీసి.. దక్షిణాఫ్రికా ఓటమిలో కీలక పాత్ర పోషించాడు. భారత్ ఎటువంటి ప్రయోగాలు చేయకుండా గత మ్యాచ్ ఆడినే జట్టునే లక్నోలోనూ కొనసాగించనుంది. లక్నో వంటి పరిస్థితుల్లో కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి జోడీ మరోసారి కీలకంగా మారనున్నారు. మరోవైపు సంజూ శాంసన్ ఈ మ్యాచ్‌కూ బెంచ్‌కే పరిమితమయ్యే సూచనలు కన్పిస్తున్నాయి. ప్రొటీస్ జట్టులో మరోసారి మార్పులు చోటు చేసుకునే ఛాన్స్ ఉంది. అయితే ఆ మార్పులు ఎలాంటివి అనేది మాత్రం బయటకు రాలేదు. డేవిడ్ మిల్లర్ తిరిగి జట్టులోకి రానున్నాడన సమాచారం.అయితే నాలుగో టీ20 మ్యాచ్ జరిగే లక్నో లో సాయంత్రం వాతావరణం చల్లగా, పొగమంచుతో కూడి ఉండే అవకాశం ఉంది. మ్యాచ్ ప్రారంభంలోనే మంచు ప్రభావం చూపే అవకాశం ఉంది. ఈ వేదికపై ఇటీవల జరిగిన టీ20 మ్యాచ్‌లలో సాధారణ స్కోర్లు నమోదయ్యాయి. పేసర్లకు బంతి ప్రారంభంలో కొంత సహకరించినప్పటికీ, స్పిన్నర్లకు మాత్రం పెద్దగా మద్దతు లభించలేదు. తుది జట్లు(అంచనా) దక్షిణాఫ్రికా: క్వింటన్ డి కాక్, ఐడెన్ మార్క్రమ్(కెప్టెన్), ట్రిస్టన్ స్టబ్స్, డెవాల్డ్ బ్రెవిస్, డేవిడ్ మిల్లర్, డోనోవన్ ఫెరీరా, జార్జ్ లిండే, మార్కో జాన్సెన్, కార్బిన్ బాష్, ఎన్రిక్ నోర్జే, ఓట్నీల్ బార్ట్‌మాన్ భారత్: అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్(కెప్టెన్), హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, జితేష్ శర్మ, హర్షిత్ రాణా/ వాషింగ్టన్ సుందర్, అర్ష్‌దీప్ సింగ్, జస్ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తిద

## ఐపీఎల్2026లోకి ఎంపీ కొడుకు.. ధర ఎంతంటే..

ఐపీఎల్2026 మినీ వేలం పలువురు ప్లేయర్లకు కాసుల పంట పండించింది. ఈ వేలంతో ఓ ఎంపీ కొడుకు ఐపీఎల్ లోకి ఎంట్రీ ఇస్తున్నాడు. ఈ వేలంలో భారత అన్‌క్యాప్డ్ ప్లేయర్ల కోసం కూడా కోల్‌కతా జట్టు తమ పర్స్‌లో ఉన్న మొత్తాన్ని వెచ్చింది. ఆ జట్టు కొనుగోలు చేసిన మొత్తం 13 మంది ఆటగాళ్లలో స్వతంత్ర ఎంపీ రాజేష్ రంజన్ అలియాస్ పప్పు యాదవ్ కుమారుడు సార్థక్ రంజన్ కూడా ఉన్నాడు. అబుదాబి వేదికగా జరిగిన ఐపీఎలమినీ వేలంలో అందరినీ ఆశ్చర్యానికి గురి చేసే కొన్ని సంఘటనలు జరిగాయి. ముఖ్యంగా కోల్‌కతా నైట్‌రైడర్స్ భారీ బిడ్డింగ్స్‌తో ఆశ్చర్యపరిచింది. రూ. 64.30 కోట్ల భారీ పర్సుతో వేలంలోకి దిగిన కేకేఆర్.. మొత్తం 13 మంది ఆటగాళ్లను కొనుగోలు చేసింది. అలానే చెన్నై సూపర్ కింగ్స్ కూడా ఇద్దరు అన్ క్యాప్డ్ ప్లేయర్లను చెరో రూ.14 కోట్లు పెట్టి కొనుగోలు చేసింది. మొత్తంగా ఐపీఎల్2026 మినీ వేలం పలువురు ప్లేయర్లకు కాసుల పంట పండించింది. ఈ వేలంతో ఓ ఎంపీ కొడుకు ఐపీఎల్ లోకి ఎంట్రీ ఇస్తున్నాడు. మరి.. అతడు ఎవరు, ఎంత ధర పలికాడు. ఆ వివరాలు ఇప్పుడు చూద్దాం.. ఐపీఎల్ 2026 మినీ వేలంలో కేకేఆర్ ఆస్ట్రేలియా స్టార్ ఆల్‌రౌండర్ కామెరూన్ గ్రీన్ ఏకంగా రూ౹ోల్‌కతా జట్టు తమ పర్స్‌లో ఉన్న మొత్తాన్ని వెచ్చింది.

## వికారాబాద్ జిల్లా శంకర్‌పల్లి వద్ద ప్యాసింజర్ రైలులో మంటలు...

వికారాబాద్. డిసెంబర్ 18(ఆకాంక్ష) : వికారాబాద్ జిల్లా శంకర్‌పల్లి సమీపంలో ప్యాసింజర్ రైలులో మంటలు చెలరేగిన ఘటన శనివారం ఉదయం కలకలం రేపింది. రైలు ఇంజిన్‌కు వెనుక ఉన్న బోగీలో అకస్మాత్తుగా మంటలు కనిపించడంతో అప్రమత్తమైన లోకో పైలట్లు వెంటనే స్పందించి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. పైలట్ల సకాల చర్యలతో పెద్ద ప్రమాదం తప్పినట్లు రైల్వే అధికారులు తెలిపారు.మంటలు పూర్తిగా ఆర్పిన అనంతరం రైలును వికారాబాద్ స్టేషన్ వరకు నెమ్మదిగా తీసుకొచ్చి అక్కడ నిలిపివేశారు. ఈ ఘటనలో ప్రయాణికులకు ఎలాంటి గాయాలు జరగలేదని, అందరూ సురక్షితంగానే ఉన్నారని అధికారులు స్పష్టం చేశారు. మంటలు ఎలా చెలరేగాయన్న దానిపై సాంకేతిక బ ృందం పరిశీలన చేపట్టిందని, ప్రాథమిక తనిఖీలు పూర్తయ్యాక పూర్తి వివరాలు వెల్లడిస్తామని రైల్వే అధికారులు తెలిపారు.ఘటన సమయంలో రైలులో ఉన్న ప్రయాణికులు కొంతసేపు ఆందోళనకు గురైనప్పటికీ, సిబ్బంది సమన్వయంతో పరిస్థితి త్వరగా సాధారణ స్థితికి చేరిందని అధికారులు పేర్కొన్నారు. రైలు రాకపోకలకు స్వల్ప అంతరాయం ఏర్పడినప్పటికీ, తదుపరి చర్యలతో సేవలు పునరుద్ధరించినట్లు తెలిపారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో కలకలం...

### హంసిని డీజీ హై స్కూల్ ప్రిన్సిపాల్ ఉన్మాదం....

### 10వ తరగతి విద్యార్థుల చేతులు విరగొట్టిన ప్రిన్సిపాల్...

### గాయాలతో ఆసుపత్రిలో విద్యార్థులు.. ఆగ్రహంలో తల్లిదండ్రులు..



వేములవాడ(ఆకాంక్ష) : రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో సంచలన ఘటన చోటు చేసుకుంది. పట్టణంలోని హంసిని డీజీ హై స్కూల్‌లో చదువుతున్న ఇద్దరు పదో తరగతి విద్యార్థులపై అదే పాఠశాల ప్రిన్సిపాల్ దారుణంగా దాడి చేయడం తీవ్ర కలకలం రేపుతోంది. పాఠశాలకు కొన్ని రోజులుగా హాజరు కాలేదన్న కారణంతో, మాథ్స్ నోట్స్ పూర్తిగా రాయలేదన్న నెపంతో ప్రిన్సిపాల్ నరాల సంతోష్ విద్యార్థులను తీవ్రంగా కొట్టాడని బాధితులు




ఆరోపిస్తున్నారు. ఈ ఘటనలో ఒక విద్యార్థి చేయి విరగగా, మరో విద్యార్థికి చేతివేలు విరిగినట్లు సమాచారం.బాధితుల వివరాల ప్రకారం వేములవాడ పట్టణానికి చెందిన సాయి, అయాన్ అనే ఇద్దరు విద్యార్థులు హంసిని డీజీ హై స్కూల్‌లో పదో తరగతి చదువుతున్నారు. అయాన్ తల్లి అనారోగ్యానికి గురై శస్త్రచికిత్స చేయించుకోవాల్సి రావడంతో, తండ్రి ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశాలకు వెళ్లిన కారణంగా ఇంటి బాధ్యతలు అయాన్‌పైనే పడినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో సుమారు 15 రోజుల పాటు తల్లిని చూసుకునేందుకు స్కూల్‌కు రాలేకపోయినట్లు అయాన్ వివరించాడు.అనంతరం పాఠశాలకు హాజరైన రోజు తన పరిస్థితిని ప్రిన్సిపాల్‌కు వివరించి, క్లాస్‌కు వెళ్లేందుకు అనుమతి కూడా తీసుకున్నట్లు విద్యార్థి తెలిపాడు.అయితే అనుమతి ఇచ్చినప్పటికీ, మాథ్స్ నోట్స్ పూర్తిగా రాయలేదన్న కారణాన్ని ముందుకు తెచ్చి ప్రిన్సిపాల్ తీవ్రంగా ఆగ్రహానికి లోనయ్యాడని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలో అయాన్‌తో పాటు మరో విద్యార్థి సాయిని కూడా తరగతి గదిలోనే దారుణంగా కొట్టినట్లు తెలిపారు. కొట్టుడులో అయాన్ చేయి విరిగిపోయిందని, సాయి చేతివేలు విరిగిందని బాధిత కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. గాయపడిన విద్యార్థులను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.ఈ ఘటన వెలుగులోకి రావడంతో విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులపై శారీరక దాడికి పాల్పడిన ప్రిన్సిపాల్‌పై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. పాఠశాల అనేది విద్యాబోధనతో పాటు భద్రత, మానవీయ విలువలు నేర్పే స్థలం కావాలని, కానీ ఇలాంటి ఘటనలు విద్యావ్యవస్థపై నమ్మకాన్ని దెబ్బతీస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బాధితుల తల్లిదండ్రులు జిల్లా విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేయడంతో పాటు, ఈ ఘటనపై ప్రభుత్వం స్పందించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడిన వారిని ఉపేక్షించకూడదని, ఇలాంటి ఘటనలు పునరావ ృతం కాకుండా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనపై అధికారుల స్పందన కోసం స్థానికంగా ఉత్కంఠ నెలకొంది.

# చలికాలంలో "గుండెపోటు"కు కారణాలివే! - వైద్య నిపుణులు ఏం చెప్తున్నారంటే!

### ఈ సీజన్?లో రోగనిరోధక శక్తి తక్కువ - ఎండకు తిరగడంతో పాటు ఏం చేయాలో తెలుసా?



వాతావరణంలో ఉష్ణోగ్రతలు తగ్గి, వెన్నులో వణుకు పుట్టించే చలితో పిల్లలు, వృద్ధులకు అనారోగ్య సమస్యలు వస్తున్నాయి. చిన్నారులకు ముక్కులో నుంచి రక్తం కారడం, చంటి పిల్లల్లో న్యుమోనియా, పెద్దల్లో ఆస్తమా పెరుగుతున్నాయి. గుండె సంబంధిత రుగ్మతలున్న వారికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ క్రమంలో రోజురోజుకూ పెరుగుతున్న చలి కారణంగా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అంటున్నారు నిపుణులు. మరి, అవేటంటో ఇప్పుడు తెలుసుకుందాం! శీతాకాలంలో జీర్ణశక్తి మందగిస్తుంది. శరీరానికి ఎండ సరిగ్గా తగలక విటమిన్ డి లోపం తలెత్తి, రోగనిరోధక శక్తి క్షీణించే అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఫలితంగా వివిధ రకాల అనారోగ్యాలు చుట్టుముడతాయని అంటున్నారు. మరి, ఈ సమస్యల్ని నివారించాలంటే ఈ కాలంలో లభించే కొన్ని ఆహారం, వ్యాయామాలతో పాటు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. జర్నీ చేస్తే వాంతులు, తల తిరుగుతోందా? - ఈ టిప్స్?తో చెక్ పెట్టొచ్చంటున్న నిపుణులు ఈ జాగ్రత్తలు తప్పనిసరి : చలి తీవ్రత పెరగడంతో అనేక లక్షణాలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా జలుబు, దగ్గు, గొంతునొప్పి, ఒళ్లు నొప్పులు, జ్వరంతో బాధపడే వారి సంఖ్య క్రమంగా పెరుగుతుందంటున్నారు నిపుణులు. ఈ కాలంలో చిన్నారుల్లో తీవ్రమైన జ్వరాలు కనిపిస్తుంటాయని చెబుతున్నారు. ఊపిరితిత్తుల ఇన్?ఫెక్షన్లు ఎక్కువగా సోకుతుంటాయని పేర్కొంటున్నారు. ముఖ్యంగా న్యుమోనియా సోకకుండా జాగ్రత్తపడాలని తెలియజేస్తున్నారు. అలాగే, అనేక రకాల అలర్జీలు, చర్మ సంబంధిత సమస్యలూ పిల్లలపై దాడి చేస్తుంటాయని పేర్కొంటున్నారు. నెలలోపు వయసున్న పసిపిల్లల్లో 'హైపోథర్మియా' వచ్చే అవకాశం ఉందంటున్నారు నిపుణులు. అంటే శరీర ఉష్ణోగ్రత తగ్గిపోయి వారి శరీరం చల్లబడుతుందని పేర్కొంటున్నారు. ఇది చాలా ప్రమాదకరమని హెచ్చరిస్తున్నారు. కాబట్టి పసిపిల్లల్ని వెచ్చగా ఉంచాలని సూచిస్తున్నారు. అలాగే, పొడి వాతావరణం వల్ల ముక్కు ఎండిపోయి లోపల నుంచి రక్తస్రావం జరుగుతుందని పేర్కొంటున్నారు. జలుబు తీవ్రంగా ఉండడం వల్ల ఎక్కువసార్లు ముక్కు చీదినా, లోపల తరచూ వేలు పెట్టినా రక్తం వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. శీతల వాతావరణం గుండె సమస్యలున్న వారికి ప్రమాదకరం. రక్తనాళాలు సంకోచించడం వల్ల హైబీపీకి దారితీస్తుంది. తద్వారా గుండెపై ఒత్తిడి పెరుగుతుంది. చల్లని వాతావరణం వల్ల రక్తం చిక్కబడి క్లాట్స్ ఏర్పడే ప్రమాదం ఉంది. శ్వాసకోశ సంబంధిత సమస్యల వల్ల గుండెకు సరఫరా అయ్యే ప్రాణవాయువు శాతం తగ్గడంతో దాని పనితనం దెబ్బతింటుంది. చలిగా ఉందని చాలా మంది శారీరక శ్రమ లేదా వ్యాయామం తగ్గిస్తారు. దీనివల్ల గుండె సమస్యలు అధికమయ్యే ప్రమాదం ఉంది. ఇప్పటికే గుండె సంబంధిత సమస్యలున్న వారు, వృద్ధులు జాగ్రత్తలు పాటించాలి. ఉదయం కాస్త ఎండ వచ్చాక వ్యాయామం కొనసాగించాలి. జన సమూహంలోకి వెళ్లినపుడు మాస్కులు ధరించాలి. కొవ్వు పదార్థాలను తినకూడదు. చక్కెర ఎక్కువ కలిగిన ఆహారాన్ని నిషేధించాలి. ఏదైనా ఇబ్బంది కలిగితే వైద్యులను వెంటనే సంప్రదించాలి. - డాక్టర్ అజయ్, గుండె వైద్యుడు, కిమ్స్ ఆసుపత్రి, హైదరాబాద్ ఆహారం, వ్యాయామం : ఈ సీజన్?లో వ్యాధుల బారిన పడకుండా నిపుణుల సూచనలు అనారోగ్యకరమైన చిరుతిళ్లు జోలికి వెళ్లకుండా వేడి ఆహారాన్ని, ముఖ్యంగా ఆకుకూరలను భోజనంలో భాగం చేసుకోవాలని సూచిస్తున్నారు. నూనెలు ఎక్కువగా ఉండే వేపుళ్లు, పిండి వంటలను కట్టిడి చేయాలని పేర్కొంటున్నారు. వేడివేడి సూప్?లను ఆహారంలో భాగం చేసుకోవాలని సూచిస్తున్నారు. ఈ కాలంలో దాహం లేదని పిల్లలు మంచి నీళ్లు ఎక్కువగా తాగరు. దీనివల్ల చర్మం, పెదవులు పొడిబారి రక్తస్రావం జరుగుతుందని తెలియజేస్తున్నారు. కాబట్టి దాహంగా అనిపించకున్నా నీళ్లు తాగుతూ ఉండాలని సూచిస్తున్నారు. రోజుకు కనీసం రెండు, మూడు సార్లు చర్మానికిమాయిశ్చరైజర్లురాసి పొడిబారకుండాచూసుకోవాలంటున్నారు. చలి ఎక్కువగా ఉంటే వ్యాయామం ఇంటి లోపల చేయొచ్చని చెబుతున్నారు. కాస్త ఎండ వచ్చాక నడక, ఇతర శారీరక శ్రమ కలిగించే ఎక్సర్?సైజ్?లు తప్పనిసరంటున్నారు. ఉన్ని దుస్తులతో చలి తగలకుండా వెచ్చగా ఉండడం అందరికీ మేలని సూచిస్తున్నారు. ఇక్కడ మీకు అందించిన సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# చల్లని వేళ నోరూరించే "మిరియాల రసం" - ఘాటుగా

### గొంతులోకి దిగుతుంటే ఈ కిక్కే వేరబ్బా!



ఉడుపి స్టైల్?లో టేస్టీ అండ్ స్పైసీ 'మిరియాల చారు' - వేడి వేడి అన్నంలోకి అద్దిరిపోతుంది! చల్లని క్లైమేట్?లో వేడి వేడి అన్నంలోకి రసం, చారు, సాంబార్ వంటివి తినడానికి ఎక్కువ మంది ఇంట్రెస్ట్ చూపిస్తుంటారు. అలాగే, ఈ వింటర్ సీజన్?లో చాలా మందిని జలుబు, దగ్గు, గొంతునొప్పి వంటి సమస్యలు ఇబ్బందిపెడుతుంటాయి. దాంతో నోటికి ఏమి తిన్నా అంత రుచికరంగా అనిపించవు. దీంతో ఏదో ఒక రసం చేసుకోవాలని అనుకుంటారు. అయితే అలాంటి వారందరి కోసం ఒక అద్దిరిపోయే రెసిపీ వెయిట్ చేస్తోంది. అదే, ఘాటు ఘాటుగా ఘుమాయించే ఉడుపి స్టైల్ "మిరియాల రసం". ఇది చాలా రుచికరంగా ఉండి తిన్నాకొద్దీ తినాలనిపిస్తుంది. అలాగే, దీని తయారీకి టమాటాలు, ఉల్లి, వెల్లుల్లి, పచ్చిమిర్చి వంటివి కూడా అవసరం లేదు. చాలా తక్కువ పదార్థాలతో అప్పటికప్పుడు ?ఈజీగా రెడీ చేసుకోవచ్చు. మరి, ఈ టేస్టీ అండ్ హెల్దీ రసం రెసిపీని ఎలా చేసుకోవాలో ఇప్పుడు చూద్దాం.

**కావాల్సిన పదార్థాలు :**

మిరియాలు - ఒక టేబుల్?స్పూన్ నెయ్యి - అర టేబుల్?స్పూన్ ధనియాలు - ఒక టేబుల్?స్పూన్ ఎండుకొబ్బరి ముక్కలు/తురుము - రెండు టేబుల్?స్పూన్లు పొట్టు మినప్పప్పు - ఒకటిన్నర టేబుల్?స్పూన్లు జీలకర్ర - అర టీస్పూన్ చింతపండు - ఉసిరికాయంత బెల్లం తురుము - ఒక టేబుల్?స్పూన్లు

పసుపు - అర టీస్పూన్ రాళ్ల ఉప్పు - రుచికి తగినంత తాలింపు కోసం : నెయ్యి - అర టేబుల్?స్పూన్ ఆవాలు - అర టీస్పూన్ కరివేపాకు - కొద్దిగా ఇంగువ - చిటికెడు రాజస్థానీ స్టైల్?లో కరకరలాడే "మిర్చీ బజ్జీలు" - ఆలూ స్టఫింగ్?తో అదుర్స్ అనిపిస్తాయి! ఈ స్పైసీ అండ్ టేస్టీ రసం రెసిపీ కోసం ముందుగా ఒక గిన్నె?లో చింతపండును తీసుకుని శుభ్రంగా కడగాలి. తర్వాత అందులో తగినన్ని నీళ్లు పోసి నానబెట్టుకోవాలి.చింతపండు నానేలోపు రసంలోకి కావాల్సిన పరిమాణంలో ఎండుకొబ్బరి ముక్కలు/తురుమును సిద్ధం చేసుకుని పెట్టుకోవాలి.ఇప్పుడు స్టవ్ మీద కడాయి పెట్టి నెయ్యి వేసుకోవాలి. అది కరిగి కాస్త వేడయ్యాక మిరియాలను వేసి వేయించుకోవాలి.మిరియాలు చిట్లుతున్నప్పుడు పొట్టు మినప్పప్పు, ధనియాలు వేసి సన్నని సెగ మీద లో ఫ్లేమ్?లో కాసేపు ఫ్రై చేసుకోవాలి.అవి వేగిన తర్వాత జీలకర్ర వేసి చిట్లనివ్వాలి. అవన్నీ వేగి మంచి సువాసన వస్తున్నప్పుడు చివర్లో రెడీ చేసి పెట్టుకున్న ఎండుకొబ్బరి ముక్కలు/తురుము వేసుకొని కాస్త ఎర్రగా మారే వరకు వేయించుకుని స్టవ్ ఆఫ్ చేసుకోవాలి అనంతరం మిక్సీ జార్ తీసుకుని అందులో వేయించిన మిరియాల మిశ్రమం, కాస్త వాటర్ వేసుకుని కొంచెం బరకగా, పేస్ట్?లా గ్రైండ్ చేసుకుని పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు నానబెట్టుకున్న చింతపండును తీసుకుని చేతితో గట్టిగా పిండుతూ చిక్కని రసాన్ని తీసుకుని పక్కన పెట్టుకోవాలి. నెక్స్ట్ రసం తయారీకి స్టవ్ మీద మిరియాలు వేయించుకున్న కడాయినే పెట్టి అందులో ముందుగా తీసిపెట్టుకున్న చింతపండు రసం పోసుకోవాలి. తర్వాత పసుపు, లీటర్ నీళ్లు, రుచికి తగినంత ఉప్పు వేసుకుని కలిపి హై ఫ్లేమ్? మీద మధ్యమధ్యలో కలుపుతూ ఒక పొంగు వచ్చేంత వరకు మరిగించుకోవాలి. ఆవిధంగా మరిగించుకున్నాక అందులో బెల్లం తురుము, గ్రైండ్ చేసి పెట్టుకున్న మిరియాల పేస్ట్?ను యాడ్ చేసుకుని ఒకసారి బాగా కలుపుకోవాలి. అనంతరం హై ఫ్లేమ్ మీద మరో 3 నుంచి 4 నిమిషాల పాటు బాగా మరగనివ్వాలి. అనంతరం స్టవ్?ను లో ఫ్లేమ్?కి టర్న్? చేసి కాసేపు అలా వదిలేయాలి. ఆలోపు స్టవ్ మరో బర్నర్ మీద తాలింపును రెడీ చేసుకోవాలి. ఇందుకోసం చిన్న కడాయి పెట్టుకుని నెయ్యి వేసుకోవాలి. అది కరిగి కాస్త వేడయ్యాక ఆవాలు వేసి చిట్లనివ్వాలి. ఆ తర్వాత కరివేపాకు, ఇంగువ వేసి కలిపి పోపును చక్కగా వేయించుకోవాలి.తాలింపు మంచిగా వేగిందనుకున్నాక స్టవ్ ఆఫ్ చేసుకుని దాన్ని మరో బర్నర్?పై సన్నని సెగ మీద మరుగుతున్న రసంలో వేసి ఒకసారి అంతా బాగా కలిసేలా మిక్స్ చేసుకోవాలి. ఆపై ఆ మిశ్రమాన్ని ఒక నిమిషం సేపు మరిగించుకుని దింపేసుకుంటే చాలు. అంతే, స్పైసీ స్పైసీగా నోరూరించే కమ్మని "ఉడుపి స్టైల్ మిరియాల రసం" సింపుల్?గా ఇంట్లోనే రెడీ అవుతుంది! మరి, నచ్చితే మీరూ ఓసారి ఈ సీజన్?లో ఇలా మిరియాల రసం చేసుకుని చూడండి. రుచితో పాటు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది! ఒకవేళ మీరు ఈ రసాన్ని ఎక్కువ మొత్తంలో చేసుకోవాలనుకుంటే ఇంగ్రీడియంట్స్?ను అందుకు అనుగుణంగా పెంచి తీసుకుంటే సరిపోతుంది.

Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com